





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 342 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 16 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :342 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 16 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ



- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
- వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు
- వేడుకల్లో పాల్గొన్న 2,500 మంది ఎన్‌సీసీ, 'మై భారత్' వాలంటీర్లు
- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో ఆ ప్రాంతం మార్మోగగా, 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు.

పెన్ పవర్ డెస్క్:

వివరాలు 2లో..



- ఎర్రకోట నుంచి పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్..!
- పాకిస్థాన్ అణు బెదిరింపులను సహించబోమంటూ తీవ్ర హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందాన్ని భారత్ అంగీకరించబోదని స్పష్టీకరణ
- పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోనే ఈ నిర్ణయమని వెల్లడి
- భారత రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్న ప్రధాని



## సంక్షేమానికి సాటి లేదు అభివృద్ధికి అడ్డు లేదు



### విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.. జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు కీలక కానుకను ప్రకటించారు. ఇందిరా గాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ, మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ చారిత్రాత్మక రోజున తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రజలు గెలవాలి-రాష్ట్రం నిలవాలి అనే నినాదంతో 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మించడమే లక్ష్యంగా

వివరాలు 2లో..

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసిన సీఎం
- ఆడబిడ్డలకు కానుకగా ఆర్టీసీ బస్సుల్లో 'స్త్రీ శక్తి' ఉచిత ప్రయాణం ప్రారంభం
- ఏడాది పాలనలో 'సూపర్ సిక్స్' హామీలను సూపర్ హిట్ చేశామన్న చంద్రబాబు
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు తిరుగులేదని స్పష్టం
- 2027 డిసెంబర్‌కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటన
- రాష్ట్ర పునర్నిర్మాణమే ఏకైక లక్ష్యంగా ముందు కెళ్తున్నామని వెల్లడి





## ఆ రోజు ఎవరూ నమ్మలేదు... ఈ రోజు అవే సూపర్ హిట్

### మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం...

### మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన చంద్రబాబు, పవన్, లోకేశ్


- విజయవాడలో 'స్త్రీ శక్తి' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఏపీ వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం
- సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కీలక పథకం అమలు
- రాష్ట్రంలోని 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరనుందని అంచనా
- పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ బస్సుల్లో వర్తించనున్న ఉచిత ప్రయాణం
- ఈ పథకంతో ప్రతి కుటుంబానికి నెలకు రూ.4 వేల వరకు ఆదా

వివరాలు 2లో..



## తవాంగ్‌లో అపూర్వ దృశ్యం.. 14,000 అడుగుల ఎత్తున దేశభక్తి వెల్లువ

- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తవాంగ్‌లో భారీ తిరంగా యాత్ర
- 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానికులతో 100 మీటర్ల జెండా ప్రదర్శన
- భారత సైన్యంలోని గజరాజ్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఈ అపూర్వ ఘట్టం
- యాత్రలో పాల్గొన్న గోరా? సైనికులు, ఐటీబీపీ సిబ్బంది, మారుమూల గ్రామాల ప్రజలు
- దేశభక్తి ప్రదర్శన తర్వాత ప్లాస్టిక్ నిర్మూలనపై క్లీన్‌నెస్ డ్రైవ్



పెన్ పవర్ డెస్క్:హిమాలయ పర్వత శిఖరాలు జాతీయ జెండాలోని మూడు రంగులతో నిండిపో యాయి. 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానిక గిరిజనులు కలిసి 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని చేతబూని

వివరాలు 2లో..

## సీటింగ్ అవమానం.. స్వాతంత్ర్య వేడుకలను బహిష్కరించిన కాంగ్రెస్ అగ్రనేతలు?



- ఎర్రకోటలో స్వాతంత్ర్య వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే
- గతేడాది సీటింగ్ వివాదంతోనే గైర్హాజరైనట్లు ఊహాగానాలు
- రాహుల్ గైర్హాజరుపై బీజేపీ తీవ్ర విమర్శలు
- పార్టీ కార్యాలయాల్లో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలోని ఎర్రకోటలో నేడు జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరుకాకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గతేడాది జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీకి కేటాయించిన సీటుపై నెలకొన్న

వివరాలు 2లో..

## పులివెందుల చరిత్రలో వైసీపీ ఎప్పుడూ ఓడిపోలేదు



- జడ్పీటీసీ ఉప ఎన్నికపై న్యాయపోరాటం కొనసాగుతుందన్న సజ్జల
- ఈసీ గుడ్డిగా వ్యవహరించిందని విమర్శ
- పోలింగ్ బూత్ లలో వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ నిర్వహించారని మండిపాటు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్:పులివెందుల చరిత్రలో వైసీపీ ఎన్నడూ ఓడిపోలేదని ఆ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలపై న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు. జగన్ విలువలు కలిగిన వ్యక్తి అని అన్నారు. జడ్పీటీసీ ఉప ఎన్నికలో అన్ని వ్యవస్థలను కూటమి నేతలు నిర్వీర్యం చేశారని... అయినా జగన్ సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. ఈసీ గుడ్డిగా వ్యవహరించిందని... సీసీ ఫుటేజ్, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే

## గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది

- జగన్, చంద్రబాబులను తాలిబన్లతో పోల్చిన షర్మిల
- జగన్ కు, చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా లేదని విమర్శలు
- కుప్పంలో జగన్, పులివెందులలో బాబు.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు
- ప్రధాని మోదీ మెప్పు కోసమే ఇద్దరూ పనిచేస్తున్నారని ఆరోపణ
- బీజేపీతో ఒకరిది బహిరంగ, మరొకరిది అక్రమ పొత్తు అని వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ బలపడాలి అని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ కు, సీఎం చంద్రబాబుకు మధ్య పెద్ద తేడా ఏమీ లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. గతంలో కుప్పంలో జగన్ చేసిన దాన్నే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు చేశారని ఆమె ఆరోపించారు. ఇద్దరు నేతలు కలిసి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "గతంలో కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని జగన్ కాలరాస్తే, ఇప్పుడు పులివెందులలో చంద్రబాబు అదే పని చేస్తున్నారు. ఎన్నికల విషయంలో ఇద్దరూ తాలిబన్ల వలే వ్యవహరిస్తున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇద్దరు నేతలు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టారా? ఇద్దరినీ వేరు చేయడానికేనా?

వైసీపీ అధినేత జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టినట్లే కనపడుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి బీజేపీని దూరం చేయడానికి అవసరమైన విధంగా ఆయన అడుగులు పడుతున్నట్లే ఉంది. సాధారణంగా పోలింగ్ లో తేడాలుంటే ఎన్నికల కమిషన్, బీజేపీపై జగన్ విమర్శలు చేయాల్సి ఉంది. అయితేవాటిని పక్కనపెడుతూ ఓటు చోరీ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీపై ఆయన మండిపడుతుండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటేరాహుల్ గాంధీ బీహార్, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను ప్రస్తావించారు కానీ, ఆంధ్రప్రదేశ్ లో 12.5 శాతం పోలింగ్ ఓట్లతో తేడా వచ్చినప్పటికీ దాని ప్రస్తావన లేకపోవడాన్ని జగన్ ప్రశ్నించారు.

**జగన్ ఆరోపణలతో...**

చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇందుకు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాని కూడా అన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు రాహుల్ తో టచ్ లో ఉన్నారంటూ జగన్ చేసిన ప్రయత్నం రాజకీయంగా మైండ్ గేమ్ అని చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ లు రానున్న ఎన్నికల్లో తలపడుతున్న సందర్భంలో మరొకసారి చంద్రబాబుతో బీజేపీ చేతులు కలపకుండా చేయకుండా ఉండేదుకు ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నట్లు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జీ మాణికం ఠాగూర్ పై కడా జగన్ విమర్శలు చేశారు.

**గతంలో తెలంగాణాలో...**

మాణికం ఠాకూర్ చంద్రబాబు నాయుడును విమర్శించడం లేదని, ఆయన ప్రభుత్వంలో జరిగే అవినీతిని ఎత్తి చూపడం లేదని, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీని వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న తమపై విమర్శలు చేయడమంటే లోపాయి కారీ ఒప్పందం ఏమిటో అర్థమవుతుందని వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం రాజకీయ ఎత్తుగడల్లో ఒక భాగమేనంటున్నారు. బీజేపీతో చంద్రబాబును దూరం చేస్తే తప్ప తనకు తిరిగి అధికారం దక్కదని భావించిన జగన్ ఇక ఇటీవల ఈ తరహా రాజకీయం మొదలుపెట్టారని టీడీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గతంలో తెలంగాణాలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని రాహుల్ గాంధీతో ప్రచారంలో పాల్గొన్న ఫొటోలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారంటే ఆ దిశగా ప్రయత్నాలు జగన్ పార్టీ మొదలు పెట్టినట్లే అనుకోవాల్సి ఉంటుంది.

# దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

పతాకావిష్కరణ జరిగిన వెంటనే, భారత వాయుసేనకు చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశంలో కనువిందు చేశాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా, మరొకటి 'ఆపరేషన్ సిందూర్' బ్యానర్‌ను ప్రదర్శిస్తూ వేదికపై పూల వర్షం కురిపించింది. సాయుధ దళాల త్యాగనిరతికి గుర్తుగా ఈ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఇది ఆయనకు వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం. ఈ వేడుకల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2,500 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. వీరంతా జ్ఞానపథ్ వద్ద 'నయా భారత్' లోగో ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఎర్రకోట నుంచి పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్..!**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, పొరుగుదేశం పాకిస్థాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్థాన్ నుంచి వస్తున్న అణు బెదిరింపులను భారత్ ఎంతమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, దశాబ్దాలుగా అమల్లో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని ఇకపై భారత్ అంగీకరించబోదని సంచలన ప్రకటన చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నీళ్లు, రక్తం ఎప్పటికీ కలిసి ప్రవహించవు" అని పునరుద్ఘాటించారు. మన దేశానికి చెందిన నీటిని పాకిస్థాన్‌తో పంచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

"మన భూములు దాహంతో అల్లాడుతుంటే, శత్రువుల నేలలను తడపడానికి మన నీటిని వాడుకున్నారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. భారతదేశానికి చెందిన నీటిపై మనకు, మన రైతులకు పూర్తి హక్కు ఉంటుంది. దేశ, రైతుల సంక్షేమం కోసం సింధు జలాల ఒప్పందాన్ని మేం అంగీకరించడం లేదు" అని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా తేల్చిచెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం 140 కోట్ల మంది భారతీయుల సంకల్పాలకు ప్రతీక అని మోదీ అభివర్ణించారు. దేశం సాధించిన సమిష్టి విజయాలను చూసి గర్వపడాల్సిన తరుణమిదని అన్నారు. ఎడారులు, హిమాలయ శిఖరాలు, సముద్ర తీరాలు అనే తేడా లేకుండా దేశంలోని ప్రతి మూల నుంచి ఒకే నినాదం వినిపిస్తోందని, అదే ప్రాణం కంటే ప్రియమైన మాతృభూమి గీతమని పేర్కొన్నారు. గత 75 ఏళ్లుగా భారత రాజ్యాంగం మనకు మార్గనిర్దేశం చేస్తోందని గుర్తుచేశారు. "వికసిత భారత్" నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు

- మొదటి పేజీ తరువాయి

పాలన సాగిస్తున్నాం. మా ఏడాది పాలనలో సంక్షేమానికి సాటి లేదు, అభివృద్ధికి అడ్డు లేదు, సుపరిపాలనకు పోటీ లేదు. ఇది ఒక రికార్డ్, ఆల్ టైం రికార్డ్" అని సగర్వంగా ప్రకటించారు.

ప్రధాన ఎన్నికల హామీలైన 'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేశామని చంద్రబాబు తెలిపారు. 'తల్లికి వందనం' పథకం కింద కోట్లాది తల్లులకు ఆర్థిక భరోసా కల్పించామని, 'ఎన్టీఆర్ భరోసా' ద్వారా 64 లక్షల మందికి ఇంటి వద్దకే పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. 'అన్నదాత సుఖీభవ' కింద 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,173 కోట్లు జమ చేశామని, 'దీపం' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద నీటిని బనకచర్లకు తరలిస్తామని, దీనివల్ల ఏ రాష్ట్రానికీ నష్టం వాటిల్లదని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా తరలివస్తున్నాయని, రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, దీని ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీని పూర్తి చేస్తున్నామని, భూ యజమానులకు

భద్రత కల్పిస్తూ 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశామని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని, అందులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

# ఆ రోజు ఎవరూ నమ్మలేదు... ఈ రోజు అవే సూపర్ హిట్

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన ఎన్నికల హామీల అమలులో మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ప్రతిష్టాత్మక 'స్త్రీ శక్తి' పథకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని కోట్లాది మహిళల దైనందిన జీవితంలో ఆర్థిక భారాన్ని తగ్గించి, వారి సాధికారతకు బాటలు వేయడమే లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఎవరూ నమ్మలేదు, కానీ ఈ రోజు అవే సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా మా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు సంతోషాన్ని, నవ్వును మరిచిపోయారు. ఆడబిడ్డలకు మహర్దశ కల్పించేంత వరకు వారికి అండగా ఉంటాం. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం నాడు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతృప్తిని ఇస్తోంది" అని అన్నారు.

**మహిళా సాధికారతే ప్రభుత్వ ధ్యేయం**

మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గతంలో డ్వాక్రా, మెప్మా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాదులు వేశాం. ఆర్టీసీలో తొలిసారిగా మహిళలను కండక్టర్లుగా నియమించిన ఘనత కూడా మాదే. త్వరలోనే మన ఆడబిడ్డలు ఆర్టీసీ డ్రైవర్లుగా కూడా సేవలు అందించాలి. మనసుంటే మార్గం ఉంటుందని మేము నిరూపించాంప" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**కోట్లాది మహిళలకు ఆర్థిక ఊరట**

ఈ పథకం రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చనుంది. శుక్రవారం సాయంత్రం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. ఇకపై మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగం, వ్యాపారం, ఆధ్యాత్మిక యాత్రలు వంటి ఏ అవసరం కోసమైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ప్రయాణ సమయంలో మహిళలకు కండక్టర్లు 'జీరో ఫేర్ టికెట్' జారీ చేస్తారు. ఈ పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు నెలకు సగటున రూ.4 వేల వరకు ఆదా అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

ముఖ్యంగా, రోజూ పనుల కోసం పట్టణాలకు వెళ్లే కూలీలు, చిన్న వ్యాపారులు, ఉద్యోగినులకు ఈ పథకం పెద్ద ఊరటనిస్తుంది. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య చదివే విద్యార్థినులు ఇకపై బస్ పాస్‌ల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. అలాగే, తిరుపతి, శ్రీశైలం, అన్నవరం, సింహాచలం, విజయవాడ కనకదుర్గమ్మ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే మహిళా భక్తులకు ప్రయాణ ఖర్చులు పూర్తిగా ఆదా అవుతాయి.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు, ఎంపీ కేశినేని చిన్ని, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీటింగ్ అవమానం.. స్వాతంత్ర్య వేడుకలను బహిష్కరించిన కాంగ్రెస్ అగ్రనేతలు?

- మొదటి పేజీ తరువాయి

వివాదం కారణంగానే వారు ఈసారి వేడుకలకు దూరంగా ఉన్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, ఇద్దరు నేతలు సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పార్టీ ప్రధాన కార్యాలయంలో, రాహుల్ గాంధీ ఇందిరా భవన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. "గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించుకున్న ఈ స్వేచ్ఛ మనందరి బాధ్యత" అని రాహుల్ పేర్కొన్నారు.

అయితే, లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ ఎర్రకోట వేడుకలకు గైర్హాజరు కావడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ ఇది జాతీయ వేడుక అని, మోదీపై వ్యతిరేకతతో రాహుల్ దేశ వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇది రాజ్యాంగాన్ని, సైన్యాన్ని అవమానించడమేనని ఆయన ఆరోపించారు.

**గతేడాది ఏం జరిగిందంటే..**

గతేడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ వివాదం మొదలైంది. క్యాబినెట్ మంత్రి హోదా ఉన్న రాహుల్ గాంధీకి ప్రొటోకాల్ ప్రకారం ముందు వరుసలో సీటు కేటాయించాల్సి ఉండగా, ఆయనను దాదాపు చివరి వరుసలో కూర్చోబెట్టారు. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్‌ను ఐదో వరుసలో ఒలింపిక్ పతక విజేతల వెనుక కూర్చోబెట్టడం తీవ్ర దుమారం రేపింది. అప్పట్లో ఈ విషయంపై రక్షణ మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. ఒలింపిక్ విజేతలను గౌరవించేందుకే సీటింగ్ ఏర్పాట్లలో మార్పులు చేశామని, కొందరు కేంద్ర మంత్రులు కూడా వారి వెనుక కూర్చున్నారని తెలిపింది. అయితే, కాంగ్రెస్ ఈ వివరణను తోసిపుచ్చింది. ఒలింపియన్లకు గౌరవం ఇవ్వాల్సిందేనని, కానీ కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్ వంటి వారు ముందు వరుసలో ఎలా కూర్చున్నారని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఈసారి రాహుల్, ఖర్గే వేడుకలకు హాజరుకాలేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# గతంలో కుప్పంలో వైసీపీ చేసిందే ఇప్పుడు పులివెందులలో టీడీపీ చేసింది

- మొదటి పేజీ తరువాయి

కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మెప్పు పొందడం కోసమే పనిచేస్తున్నారని ఆమె విమర్శించారు.

దేశంలో ఓట్ల చోరీతో మోదీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంటే, రాష్ట్రంలోని ఈ ఇద్దరు నేతలు కనీసం నోరు మెదపడం లేదని షర్మిల విమర్శించారు. "ఎందుకంటే బీజేపీతో ఒకరిది బహిరంగ పొత్తు అయితే, మరొకరిది అక్రమ పొత్తు. ఇందులో భాగంగానే రాష్ట్ర ఎంపీలు మొత్తం బీజేపీకి ఊడిగం చేస్తున్నారు" అని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్య విలువలు నిలబడాలంటే కాంగ్రెస్ పార్టీ బలపడాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజాస్వామ్యం బతుకుతుందని షర్మిల స్పష్టం చేశారు.

# పులివెందుల చరిత్రలో వైసీపీ ఎప్పుడూ ఓడిపోలేదు

- మొదటి పేజీ తరువాయి

ఇవ్వడలేదని విమర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తాము కూడా ఢీ అంటే ఢీ అని తలపడి ఉంటే ఎన్నికల ఫలితం మరో విధంగా ఉండేదని... కానీ, ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని తాము భావించామని చెప్పారు. పోలింగ్ బూత్ లలో వైసీపీ ఏజెంట్లు లేకుండానే పోలింగ్ నిర్వహించారని మండిపడ్డారు. 15 పోలింగ్ బూత్ లకు 2 వేల మంది పోలీసులను పెట్టారని విమర్శించారు. ఇంటింటికీ వెళ్లి చూస్తే ఎంతమంది ఓటు వేశారో, ఎంత మంది వేలికి సిరా చుక్క ఉందో తెలుస్తుందని చెప్పారు. మన ప్రజాస్వామ్యాన్ని మనం రక్షించుకుందామని పిలుపునిచ్చారు.

# తవాంగ్‌లో అపూర్వ దృశ్యం.. 14,000 అడుగుల ఎత్తున దేశభక్తి వెల్లువ

- మొదటి పేజీ తరువాయి

కదం తొక్కారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లా చునా సరిహద్దు ప్రాంతంలో ఈ అద్భుతమైన, అపూర్వమైన దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సైన్యానికి చెందిన గజరాజ్ కార్ప్స్ ఈ తిరంగా యాత్రకు నేతృత్వం వహించింది. ఈ యాత్రలో 160 మంది గోరా? సైనికులు, 25 మంది ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) సిబ్బందితో పాటు మాగో, చునా వంటి మారుమూల పల్లెల నుంచి సుమారు 150 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. పసిపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ భుజం భుజం కలిపి నడవడంతో ఆ ప్రాంతమంతా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలతో నిండిపోయింది. అసిస్టెంట్ కమిషనర్ ఛుటన్ వాంగ్చు నేతృత్వంలోని సివిల్ అడ్మినిస్ట్రేషన్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులను భాగస్వాములను చేసింది. ఈ యాత్రలో వారణాసిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ టిబెటన్ స్టడీస్‌కు చెందిన 23 మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు కూడా పాల్గొనడం విశేషం.

ఈ భారీ ప్రదర్శన అనంతరం దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రదర్శించారు. యాత్రలో పాల్గొన్న సైనిక, పౌర విభాగాలు, గ్రామస్థులు కలిసి 'ప్లాస్టిక్ రహిత జోన్' పేరుతో పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించి, సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంపై అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ హర్షం వ్యక్తం చేశారు. "శిఖరాగ్ర ప్రాంతాల్లో ఇదే నిజమైన భారత స్ఫూర్తి" అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాగో, చునా గ్రామాల్లోని ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసి స్థానికులు తమ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్యం అనేది అందరి సమష్టి బాధ్యత అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

# ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది: పుతిన్ ప్రశంస



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ సాధించిన విజయాలను కొనియాడుతూ, ప్రపంచ వేదికపై దేశానికి 'సముచిత గౌరవం' లభిస్తోందని ప్రశంసించారు. ఫ్రాన్స్, అమెరికాతో దేశాల అధినేతలు కూడా భారత్‌కు అభినందనలు తెలియజేశారు. "ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలతో పాటు ఇతర అనేక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే. అంతర్జాతీయ వేదికపై మీ దేశానికి గొప్ప గౌరవం లభిస్తోంది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌తో తమ దేశానికి ఉన్న బలమైన బంధాన్ని గుర్తుచేసుకున్నారు.

# అమ్మ మధుర స్మృతులు బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతం



**ములగాడ పెన్ పవర్ ఆగస్టు 15** :62వ వార్డు గుల్లలపాలెం జీ.వి.ఎం.సీ క్రీడా ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవం (ఆగస్టు 15) 79వ ఘనతంత్రోత్సవం సందర్భంగా, కీర్తిశేషు లు కర్రి భవాని తొలి వర్ధంతి నిమిత్తంగా ఆమె జ్ఞాపకార్థంగా నిర్వహించిన "అమ్మ మధుర స్మృతులు" షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఎంతో ఘనంగా జరిగింది.ఈ టోర్నమెంట్‌ను ఆమె కుమారుడు కర్రి ధీరజ్, ఇండస్ట్రియల్ జోన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏ గ్రూప్ అడ్వైజర్‌గా, అదే గ్రూప్ సభ్యుల సహకారంతో 2025 ఆగస్టు 12, 13, 14 తేదీలలో విజయవం తంగా నిర్వహించారు.టోర్నమెంట్‌లో సీనియ ర్స్ విభాగంలో ధీరజ్-నవీన్ జంట విజేతలుగా నిలవగా, రవితేజ-సింహాచలం రన్నర్స్‌గా నిలిచారు. జూనియర్స్ విభాగంలో నూకరాజు-తేజా జంట విజేతలుగా,అప్పలరాజు-లోకేష్ జంట రన్నర్స్‌గా నిలిచారు. ఈ టోర్నమెంట్ ఆద్యంతం అత్యంత ఆసక్తికరంగా, క్రీడాస్ఫూర్తి తో సాగింది. ఇండస్ట్రియల్ జోన్‌కు చెందిన అనేకమంది ఆటగాళ్లు ఉత్సాహంగా పాల్గొన్నా రు.విజేతలకు బహుమతులు 62వ వార్డు కార్పొరేటర్ శ్రీ రైన పి.వి. సురేష్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి సత్యనారాయణ (కర్రి భవాని గారి మరిది), ఐజెడ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పెద్దలైన నాగిరెడ్డి మన్మధరావు, హానరబుల్ ప్రెసిడెంట్ కోటి, అసోసియేషన్ అధ్యక్షులు లాయర్ శ్రీనివాసరావు, కార్యదర్శి అశోక్, జాయింట్ సెక్రటరీ మజ్జి రమేష్, కేశ్యార్ నవీన్, విజయ్, అన్నాజీ, శంకర్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం కర్రి భవాని సేవలను స్మరించుకుంటూ, యువతలో క్రీడాపై మక్కువ పెంచేలా ఎంతో స్ఫూర్తిదాయకంగా సాగింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ఉత్తమ ఉద్యోగిగా వి. శ్రీనివాసరావుకు రాష్ట్ర మంత్రి సత్కారం



స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవప్రదమైన ఘనత

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్ట్ 15:** ప్రభుత్వ ఉద్యోగ జీవన ప్రయాణంలో ప్రతిభ, కృషి, నిబద్ధత, క్రమశిక్షణకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం ప్రతి అధికారికి గర్వకారణం. అలాంటి అరుదైన గౌరవాన్ని వి. శ్రీనివాసరావు అందుకున్నారు.

2022లో సహాయ పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొంది, ప్రస్తుతం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఆయన, ప్రజలకు, ప్రభుత్వంకు మధ్య సమాచార వారధిగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. అధికారిక విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన, వినయశీలత, మరియు విభాగపరమైన సమన్వయం విషయంలో ఆయన చూపుతున్న ప్రతిభ, జిల్లా స్థాయి కార్యక్రమాల నిర్వహణలో సమర్థత ఇవన్నీ కలిపి ఆయనకు ఈ గుర్తింపుని తెచ్చాయి.

గత 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంపులు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులను సత్కరించారు. ఈ సందర్భంగా, జిల్లా స్థాయిలో అద్భుత సేవలందించిన వి. శ్రీనివాసరావుకు "ఉత్తమ ఉద్యోగి" అవార్డును మంత్రి స్వయంగా ప్రదానం చేశారు.

అవార్డు అందుకున్న అనంతరం, వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ "ఈ గౌరవం నా వ్యక్తిగత విజయం కాదు, ఇది మా విభాగం సిబ్బంది, సహచరుల సహకారానికి ప్రతిఫలం. ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరేలా మరింత కృషి చేస్తాను అని అన్నారు."

ఈ ఘనతపై జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ, "మా సహచరుడు ఈ గౌరవం పొందడం మాకు గర్వకారణం" అన్నారు.ప్రజలతో ప్రభుత్వం మధ్య సమాచార వారధిగా కొనసాగుతున్న వి. శ్రీనివాసరావు భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని సహచరులు ఆకాంక్షించారు.

# విశాఖ కలెక్టరేట్‌కు ఆధునిక ముఖద్వారం !





**కలెక్టర్ హరేంధిర ప్రసాద్ శుభారంభం**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం ఆగస్టు 15 :** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌కు ఆధునిక సదుపాయాలతో కూడిన కొత్త ముఖద్వారం శుక్రవారం ఉదయం ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ గేటును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జేసీ కె. మయూర్ అశోక్ లతో కలిసి ప్రారంభించారు,పాత ముఖద్వారం స్థానంలో రూ.80 లక్షల వ్యయంతో ఈ కొత్త గేటును నిర్మించారు. వినూత్న డిజైన్‌తో పాటు, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక సెక్యూరిటీ గదులు, ఇన్-ఔట్ గేట్లు, విద్యుదీకరణ, సీసీ కెమెరాల ఏర్పాటు వంటివి గేటుకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ ఎస్.ఈ. బలరామరాజు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# క్లాప్ మిత్రులకు ఘన సన్మానం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎండనీ వాననీ తట్టుకుని నిరంతరం సేవలందిస్తున్న పంచాయితీ పారిశుధ్ర కార్మికులు ు క్లాప్ మిత్రులను ఘనంగా సన్మానించారు.స్థానిక సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రీమేల రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. జనసేన పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గొర్లె వీర వెంకట్, బీజేపీ నాయకులు పాల్ ఉపసర్పంచ్ రాంబాబు, వార్డు సభ్యులు అంజి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గొర్లె వీర వెంకట్ మాట్లాడుతూ, "పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు శ్రమిస్తున్న క్లాప్ మిత్రుల సేవలు ఎంతో విలువైనవని, ప్రజలంతా వారికి రుణపడి ఉంటారు. అటువంటి సేవాదారులను గౌరవించటం గర్వకారణం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృప, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని ఉద్ఘాటన..
- రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను, అభివృద్ధి అంశాలను వివరించిన మంత్రి
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో..
- ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన..
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఆగస్టు 15 :** పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీసు రక్షక దళాలు చేసిన విన్యాసాలు, మార్చ్ ఫాస్టు, గౌరవ వందన తదితర అధికారిక ప్రక్రియల నడుమ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహ భరితంగా సాగాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, సాధించిన ప్రగతి అంశాలను తెలుపుతూ సాగిన శకటాల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పార్వతీపురం జిల్లా నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, అధికారులు, స్వాతంత్ర్య పోరాట సమరయోధులు, న్యాయ వ్యవస్థ ప్రముఖులు, పోలీసు అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం, వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవా కార్యకర్తలు, పాత్రికేయులు, విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా యంత్రాంగం వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ గావించారు. పరేడ్ కమాండర్ ఆధ్వర్యంలోని పోలీసు దళం మంత్రికి సెల్యూట్ సమర్పించగా, బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించింది. పరేడ్ కమాండర్ స్వాగతం మేరకు మంత్రివర్యులు పరేడ్ మైదానాన్ని సందర్శించి, పోలీసు దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అతిథి సభా వేదిక వద్దకు చేరుకోగా... పోలీసు దళాలు కవాతు నిర్వహించాయి.

**అభివృద్ధి, సంక్షేమంలో అన్ని వర్గాల ప్రజలకు సమున్నత స్థానం**

కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభా వేదిక నుంచి రాష్ట్ర, జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అర్హులైన వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందజేశామని పేర్కొన్నారు. అటు అభివృద్ధిలోనూ, ఇటు సంక్షేమంలోనూ అన్ని వర్గాలకు సమున్నత స్థానం కల్పించామని వివరించారు. సమ్మిళిత విధానాలతో అన్ని వర్గాల ప్రయోనాలకు పెద్దపీట వేశామని, ఎన్నో అంశాల్లో విశేషమైన ప్రగతి సాధించామని ఉద్ఘాటించారు. బలహీన వర్గాల వారికి అండగా ఉన్నామని, మహిళలకు అన్ని విధాలా తోడుగా నిలిచామని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రగతి నివేదికలో విపులంగా వివరించారు. ఒకసామాన్య గిరిజన కుటుంబంలో పుట్టి, వారి కష్టాలు చూసి చలించిపోయిన తనకు గిరిజన శాఖ ద్వారా ఆ కష్టాలు తీర్చగలిగే అవకాశం, అదృష్టం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మన ప్రభుత్వమని, పేదల ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం, మంచి ప్రభుత్వమని తెలియజేస్తూ తన సందేశాన్ని ముగించారు.



**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన డాగ్ షో**

బిందు, లైకా, శాండీ పేరు గల పోలీసు జాగిలాలు (డాగ్స్) చేసిన ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముందుగా బిందు జాగిలం మంత్రికి నోటితో పుష్పగుచ్ఛాన్ని అందజేసి, సెల్యూట్ చేయగా, బిందు,శాండీ, లైకా చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన..**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ, విద్యా శాఖ, ఐటీడిఏ, మహిళా శిశు సంక్షేమం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అటవీ, పీ 4 మరియు అగ్నిమాపక, విపత్తుల నివారణ నిర్వహణ సంస్థలు ఉన్నాయి. కాగా ఐసీడిఎస్ ప్రథమ, విద్యా శాఖ ద్వితీయ, గ్రామీణ నీటి సరఫరా తృతీయ, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కన్సోలేషన్ బహుమతులను కైవసం చేసుకున్నాయి.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆద్యంతం అలరించాయి. తొలుత గుమ్మలక్ష్మీపురం కేజీబీవీ విద్యార్థులు దేశ్ కీ రంగీల గీతానికి చేసిన నృత్యాలు, కొత్తవలస కేపీఎం హై స్కూల్ విద్యార్థులు దేశభక్తి సంగీతానికి చేసిన ప్రదర్శనలు అలరించాయి. సీతానగరం కేజీబీవీ విద్యార్థులు చూడ చక్కని తల్లి గీతానికి, సీతంపేట కేజీబీవీ విద్యార్థులు చేసిన థింసా నృత్యం ఆహుతులను అబ్బురపరచాయి. పార్వతీపురం టీఆర్ఎంఎం హై స్కూల్ విద్యార్థులు చేసిన ఎత్తర జెండ గీతానికి, గరుగుబిల్లి కేజీబీవీ విద్యార్థులు చేసిన పిరమిడ్ మరియు జయహో గీతానికి చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల అనంతరం విద్యార్థులను మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. కాగా గరుగుబిల్లి కేజీబీవీ ప్రథమ, సీతానగరం కేజీబీవీకి ద్వితీయ స్థానం రాగా, కేపీఎం హై స్కూల్ తృతీయ, సీతంపేట కేజీబీవీ కన్సోలేషన్ బహుమతులను అందుకున్నాయి.

**ప్రతిభా పురస్కారాలు ప్రదానం**

వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సేవకులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి మంత్రి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న 589 మంది అధికారులు, సిబ్బంది ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు.

**స్టాళ్ల సందర్శన.. అభివృద్ధి అంశాలపై కలెక్టర్ ఆరాలి**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ అభివృద్ధిని తెలియజేసే విధంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటుచేశారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, గిరిజన సహకార సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉద్యానవన మరియు సూక్ష్మ బిందు సేద్య విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ తదితర శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేయగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయ వివరాలను మంత్రివర్యులు అడిగి తెలుసుకున్నారు.





ఈ వేడుకల్లో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్. రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఐసీడిఎస్ పథక సంచాలకులు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, డా. టి.కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా వ్యయసాయ శాఖాధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూనా, జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ కుమార్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి పి.సింహాచలం,ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పనితీరే ప్రశంసలకు ప్రామాణికం



## ఉత్తమ సేవలకు 16 అవార్డులు

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 15 :** పనిచేసేది ఎక్కడైనా ప్రశంసలు పొందడం ఆయనకు నిత్యకృత్యం. విధి నిర్వహణలో అంకిత భావం, పనితీరులో కచ్చితత్వం ఆయనకు అధికారుల మన్ననలు తెచ్చిపెడుతున్నాయి. దీంతో స్వతంత్ర, గణతంత్ర దినో త్సవ వేడుకల్లో తరచుగా ఆయనకు ప్రశంసాపత్రాలు లభిస్తుండడం రివాజుగా మారింది. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో డివిజనల్ పౌర సంబంధాల శాఖ అధి కారిగా ఐటిడిఏ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పండు రాములు 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ పౌర సంబంధాల శాఖ అధికా రిగా పనిచేస్తున్న రాములు పనితీరును మెచ్చిన ప్రాజెక్టు అధికారి ప్రత్యేకంగా ఐ.టి.డి.ఎ. కార్యాలయానికి డిప్యూటేషన్ పై నియమించుకున్నారు. దీంతో ఐదు సంవత్సరాలు ఆయన ఐ.టి.డి.ఎ. కార్యాలయంలోనే సేవలు అందిస్తూ మధ్య మధ్యలో కొంతకాలం పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పౌర సంబధాల శాఖ అధి కారిగా పనిచేసారు.

రాములు ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ఆయన చూపించే అంకిత భావం, పనితీరులో ఏకాగ్రత వంటి లక్షణాలు ఉన్నత అధికారుల మన్ననలకు దారితీస్తూ స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాల్లో ప్రశంసాపత్రా లకు ఎంపిక చేస్తుండడం పరిపాటిగా మారింది. ఐ.టి.డి.ఎ. అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న రాములు పనితీరును ప్రాజెక్టు అధికారి బాలాజి ప్రత్యేకంగా గుర్తించి గణతంత్ర దినోత్సవ సంబరాల్లో జిల్లా స్థాయిలో అవార్డుకు సిఫార్సు చేసారు. దీంతో గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వినయ్ చంద్ రాములుకు అవార్డును బహుకరించి విధి నిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు.

విశాఖ, శ్రీకాకుళం, విజయనరం జిల్లా కలెక్టర్లతో అవా సమాచారశాఖ ఎపిఆర్ ఓ గా రాములు అవార్డులను అందుకున్నారు.

విధి నిర్వహణలో అంకిత భావం

విధినిర్వహాణలో ఆ శాఖాధికారులు చేసిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ సకాలంలో ఉన్నతాధికారులు వృత్తిపరంగా సూచించిన పనులను ఎంతో కమిట్మెంట్తో చేస్తూ ఉన్నతధికారుల వద్దే కాకుండా తాను పని చేసిన ప్రతీ జిల్లా కలెక్టర్ వద్ద అలాగే ఐటిడిఏ ప్రాజెక్టు అధికారుల వద్ద ప్రశంసలు అందుకుంటూ తన కెరీర్లో ఎటువంటి మచ్చలేకుండా పనిచేస్తూ శభాష్ రాములు అంటూ ఉన్నతాధికారులు మన్ననలు పొందుతూ విధులు నిర్వహిస్తున్నారు. పాడేరు సమాచారశాఖ డివిజనల్ పబ్లిక్ రిలేషన్ అధికారి రాములు ఎపిఆర్ ఒగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో పనిచేస్తూ పలువురు మన్ననలు, ప్రశంశలు పొందుతూ వస్తున్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు పరిధిలో మూడు జిల్లాల్లో కూడా ఎపిఆర్ ఒగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక పాత్రికేయులకు అందజేస్తూ తన వంతుగా ప్రభుత్వ పథకాలను పత్రికల్లో ప్రచారం చేసేలా కృషి చేస్తూ పి. రాములు విధులను నిర్వహిస్తూ ఉన్నారు. అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ పిఒలు, జిల్లా కలెక్టర్ల వద్ద విధులు నిర్వహిస్తూ మన్ననలు పొందుతూ వస్తున్నారు. డివిజనల్ పిఆర్ఓ పి.రాములు సేవలను మొదటి సారిగా గుర్తిస్తూ 2002 సంవత్సరంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన జి. వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశాంసా పత్రాన్ని అందుకున్నారు. 2006 సంవత్సరం 2007 సంవత్స రంలో వరుసగా రెండు సార్లు ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఎ. శరత్ చేతుల మీదుగా రాములు అందుకున్నారు. పాడేరు నుంచి శ్రీకాకుళం బదిలీ అయిన రాములు 2008 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నాగులాపల్లి శ్రీకాంత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మళ్లీ 2012 సంవత్సరంలో పాడేరుకు బదిలీ పై వచ్చి అప్పటి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్ ప్రభాకర్ చేతుల మీదుగా రాములు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2014 సవంత్సరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటిడిఎ పిఒగా ఉన్న ప్రస్తుత జిల్లా కలెక్టర్ వి.వినయ్చంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2016 సంవత్సరంలో అప్పటి ఐటిడిఎ పిఒ ఎం, హరినారాయణన్

ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 2017 సంవత్సరంలో రాములు విజయనగరం బదిలీపై వెళ్లగా అక్కడ విధినిర్వాహణలో ఉత్తమ సేవలు అందించడంతో 2018లో అక్కడ జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. మళ్లీ పాడేరు బదిలీ కావడంతో 2018 సంవత్సరంలో ఐటిడిఎ పిఒ డికె బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని రాములు అందుకున్నారు. 2020 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎపిఆర్ ఒ గా పి.రాములు సేవలను గుర్తించి విశాఖలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ చేతుల మీదుగా ఎపిఆర్ ఒగా రాములు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2022 గణతంత్ర దినోత్సవం, లో ,2023 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అప్పటి కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అనుకున్నారు. రాములు సర్వీస్ కెరీర్లో మొత్తం 16 అవార్డులను స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకుంటూ ఉన్నతధికారుల మన్ననలు పొందుతూ వస్తున్నారు. ఈ సందర్భంగా పాడేరు డివిజనల్ పిఆర్ఓ రాములు మాట్లాడుతూ అవార్డు తీసుకున ప్రతీసారి బాధ్యతలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా అంకిత భావంతో పనిచేయాలని బావిస్తామన్నారు. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు చేయడానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. వృత్తిని దైవంగా బావించి సమాచార శాఖ ప్రతిష్టను పెంచడానికి కృషి చేసి ప్రభుత్వ సంక్షే, అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తానని పిఆర్ ఒ పి. రాములు అన్నారు. ఈనెల 31వ తేదీన ఆయన పదవి విరమణ చేయనున్నారు.

# ఘనంగా స్వతంత్రం వేడుకలు..



**పాడేరు, పెన్ పవర్,ఆగస్టు 15:** స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయక కలెక్టర్ సాహిత్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేకమంది దేశభక్తులు మహానుభావులు దేశం కోసం పోరాడి స్వతంత్రాన్ని సాధించారని వారి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. మన ప్రాంతం నుండి అల్లూరి సీతారామరాజు అనుచరులు

అల్లూరి సీతారామరాజు జిల్లా

అనేకమంది స్వతంత్రం కోసం పోరాడి అమరులయ్యారని అన్నారు. వారి స్ఫూర్తితో మనమందరం దేశభక్తిని చాటుకోవాలని అన్నారు. ప్రపంచ దేశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఏజెన్సీలో రెడ్ క్రాస్ సొసైటీ మరింత విస్తృతం చేసి గిరిజనులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. మూగ చెవిటి వారికి ఉపాధి కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీని మరింత అభివృద్ధి చేసి అనేక మందికి సేవలు అందించాలని అన్నారు. పెరేడ్ మైదానంలో రెడ్ క్రాస్ యూత్ స్కాత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ గంగరాజు కార్యదర్శి గౌరీ శంకర్ కోశాధికారి సూర్యారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం,లోహితస్, మరల మని చెవిటి మూగ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గుర్తింపు - PMU రాంగోపాల్‌కు విశిష్ట సేవ పురస్కారం



**పాడేరు పెన్ పవర్, ఆగస్టు :15:** ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సమయానికి, పారదర్శకంగా, ఎలాంటి ఆటంకం లేకుండా అందించడం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన %ూవీఖ% రాంగోపాల్ ను జిల్లా పరిపాలన యంత్రాంగం సత్కరించింది. 2021 నుండి ఇప్పటివరకు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలను మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు చేర్చడంలో రాంగోపాల్ గారు విశేష కృషి చేశారు.

వీటిలో ముఖ్యంగా %-ూవీ% కిసాన్ %-% అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం,

తల్లికి వందనం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, జననీ సురక్ష యోజన ద్వారా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం, ఆరోగ్య భద్రత, ఆర్థిక మద్దతు,

అందరికీ ఆధార్ సేవలు,

భూ హక్కుల మ్యూటేషన్ సేవలు, అటవీ హక్కుల పట్టాలు పంపిణీ వంటి పథకాలను నిరంతరంగా.గిరిజన ప్రజలతో నేరుగా కలిసికట్టుగా పని చేసి, చివరి అంచు వరకు సేవలు చేరేలా కృషి చేయడం, సమస్యలను సమయానికి పరిష్కరించడం, మరియు పారదర్శక విధానంతో ముందుకు సాగడం వంటి ఆయన సేవలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

ఈ నిస్వార్థ కృషిని గుర్తించి ప్రభుత్వం, ఉత్తమ సేవ ప్రశంస పత్రంను ప్రదానం చేసింది. ఈ గౌరవాన్ని జిల్లా కలెక్టర్,దినేష్ కుమార్ , జాయింట్ కలెక్టర్, ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి %×ుణూ% డా. అభిషేక్ గౌడ్ వారి చేతుల మీదుగా రాంగోపాల్ కు 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగాఅందించారు .

ఈ పురస్కారం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా తన సహచార సిబ్బంది రాజేష్, లోహిత్ జిల్లా పరిపాలన వ్యవస్థకు, ప్రజలకు అంకితభావంతో అందించిన సేవలకు ఇది ఒక సాక్ష్యం.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 15** మండలం, హుకుంపేట పంచాయితీ సచివాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ సమీడ. వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సర్పంచ్ పూర్ణిమ చేతులు మీదగా జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎందుకు జరుపుకుంటున్నామో ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ సత్యనారాయణ, వైస్ సర్పంచ్ గోవింద్, వార్డ్ మెంబర్లు నాగబాబు,భాస్కర్, లక్ష్మణ్, నూకరాజు, పిసా కమిటీ సభ్యులు గణేష్, రామకృష్ణ, వీర్రాజు, వెంకట్, హుకుంపేట వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు అనిల్, అంగన్వాడి టీచర్లు, సచివలయం సిబ్బంది,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీ సర్ జి గౌరీ శంకర్రావు.



**పాడేరు,పెన్ పవర్,అగస్ట్ 15:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పని చేస్తున్న ఈయన అనేక సేవా రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, మరియు ప్రజలలో సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన, స్వచ్ఛభారత్, వాయు కాలుష్యం నివారణ, నీటి కాలుష్యము నివారణ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిలిపివేత, తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, మొక్కలు నాటడం, బాల్యవివాహాలు, బాల కార్మికుల గూర్చి అవగాహన కల్పించడం. యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లుగా రిజిస్ట్రేషన్ చేయడం, లో భాగంగా ఈ ప్రశంసా పత్రాన్ని పొందానని తెలిపారు. ఈ అవార్డు పొందడం వలన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వన్ చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎన్ రసూల్, ఐక్య సి కోఆర్డినేటర్ శ్రీ పి కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది, బోధ నేత్ర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## శ్రీ గౌతమీ పాఠశాల లో ఘనంగా 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు




**పాడేరు పెన్ పవర్ ఆగస్టు 15 :** పాఠశాల. ప్రధానోపాధ్యాయులు. దాడి వెంకట్ శివ గారు ఆధ్వర్యం గౌతమి స్కూల్ చైర్మన్ పాల్గున్నారు. ఈ యొక్క కార్యక్రమం లో.

లి గౌతమి స్కూల్ చైర్మన్ . మాట్లాడుతూ.

ముందుగా. భారతీయులందరికి. 79వ, స్వతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం ఈ స్వతంత్ర్య దినోత్సవం.రక్తాన్ని త్యాగంగా మార్చిన వీరుల వీరగాథలతో మన స్వేచ్ఛా సూర్యుడు ఉదయించాడు.

మన తల్లిదేశం ఎల్లప్పుడూ శాంతి, ఐకమత్యం, సాంస్కృతిక సంపదలతో వికసించాలని కోరుకుందాం.

మన ప్రతిజ్ఞ ు దేశాన్ని కాపాడుతూ, అభివృద్ధి దిశగా నడిపిస్తూ, వచ్చే తరాలకు స్ఫూర్తి అవ్వాలి సందేశం ఇచ్చారు జై జవాన్, జై కిసాన్, జై హింద్

ఈ కార్యక్రమం లో. పి ఇ టీ ఊలం ఈశ్వర్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గున్నారు.

## ఈ 79 వ స్వాతంత్ర సంబరాలు ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలం

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌ"శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు పెన్ పవర్ ఆగస్టు 15:** ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు . మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ఉద్దేశించి శాసన సభ్యులు మాట్లాడుతూ 200 సంవత్సరాలుపాటు బ్రిటిష్ మరియు డచ్చి, పోర్చుగీసు వారు ఆధీనంలో ఉన్న భారతదేశం విముక్తి కోసం ఎంతో మంది భారతీయులు ప్రాణ త్యాగం ఫలితంగా భారత దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చారు, ఈ స్వాతంత్ర



పోరాటంలో ఎంతోమంది భారతీయులు తో పాటు మన గిరిజన ప్రాంతానికి చెందిన ఆదివాసీలు గాం.గంటందొరా, గాం మల్లుదొరా,మర్రి కామయ్య , బోనంగి పండు పడాల్ వారితో పాటు ఎంతో మంది స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు కు మద్దతుగా బ్రిటిష్ వారు పోరాటంలో పాల్గొన్నారు, మనమందరం ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే అనాడు వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసి ఎంతో మంది ప్రాణత్యాగం వల్ల మనకు స్వతంత్రం వచ్చింది కావున నేటి విద్యార్థి విద్యార్థినిలు అందరూ బాగా చదువుకుని మన ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేసి భవిష్యత్ లో భారత పౌరులుగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మీ అందరికి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం క్రీడా పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సరగడం శ్రీనివాస్ , ఇంచార్జ్ ప్రిన్సిపల్ రమాదేవి , సీనియర్ అసిస్టెంట్ జి.మహేష్ , వైసీపీ నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ,మాజీ సర్పంచ్ మినుముల కన్నపాత్రుడు, పాంగి నాగరాజు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన అరుకు ఎమ్మెల్యే

### దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి. కుటుంబ సభ్యులకు ధైర్యం నింపిన అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం

పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 15.

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం ఓలద్ద పంచాయతీ పోసలగరువు గ్రామస్తుడు వైసీపీ నాయకుడు రేగం. భీంబాబు.మరణించిన విషయం తెలుసుకొని, అరకు శాసన సభ్యులు రేగం. మత్యలింగం . వారి కుటుంబానికి 5000/-రూపాయలు దహన, సంస్కారం కొరకు హార్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమానికి, హుకుంపేట వైసీపీ మండల అధ్యక్షులు పాంగి అనిల్ రాప ఎంపీటీసీ కొరబు. వెంకట్, కొంతిలి సర్పంచ్ రేగం. రమేష్, ఉపాధ్యక్షులు కాకరి. వెంకటరావు, మాజీ. ఎంపీపీ నైని. బాలన్న, మండల నాయకులు పాంగి. వెంకట్ మాత్యరాజు వైసీపీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









**పాడేరు,పెన్ పవర్, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేసారు. పోలీసులు, విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రసంగించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులను కలసి సాలువాలు కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.

### అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనల అలరించాయి. ప్రదర్శనలో గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి, పాడేరు కెజిబివి పాఠశాల ద్వితీయ బహుమతి లోచలిపుట్టు ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులు తృ తీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. హుకుంపేట కెజిబివి పాఠశాల, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల, పాడేరు కెజిబివి పాఠశాల శ్రీనృత్యాంజలి మ్యూజిక్ మరియు డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు సాంస్కృ తిక ప్రదర్శనలు చేసారు.

### ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివిద ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యవసాయ మరియు ఉద్యాన శకటానికి మొదటిస్థానం, గృహనిర్మాణ శాఖ, ఎపి ఇపిడిసి ఎల్ శకటాలకు ద్వితీయ స్థానం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ స్థానంలో నిలిచాయి.

### ఆసక్తికరంగా ఏర్పాటు చేసిన స్టాల్స్

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఏర్పాటు చేసిన స్టాల్ను సందర్శకులు ఆసక్తిగా తిలకించారు. అటవీ శాఖ ప్రథమ స్థానంలో, కాఫీ బోర్డు ద్వితీయ స్థానం, డి ఆర్ డి ఏ వెలుగు స్టాల్ కు తృ తీయ స్థానం లభించింది. వేడుకలలో 10 శాఖలు స్టాల్స్ ను ఏర్పాటు చేసాయి. జిల్లా వైద్యారోగ్యశాఖ, గంజాయి నిర్మూలనపై పోలీస్, ఐసిడి ఎస్, సెరీకల్చర్, జిసిసి, విడివికె, డి ఆర్ డి ఏ, జిల్లా సర్వజన ఆసుపత్రి, కాఫీ బోర్డు, అటవీ శాఖలు స్టాల్ను ఏర్పాటు చేసాయి.

మార్చ్ ఫాస్టలో తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం హకుంపేట కెజిబివి పాఠశాల విద్యార్థులు ద్వితీయ, పాడేరు ఇంగ్లీషు మీడియ పాఠశాల విద్యార్థులు తృ తీయ స్థానాల్లో నిలిచారు. పోలీసు జాగిలాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎంజె అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డి. ఎస్ ఓ సందీప్ రెడ్డి, డి ఆర్ ఓ కె.పద్మలత, ఎస్డీని ఎం.వి. లోకేష్ కుమార్ అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జీకే వీధి కేజీబీవీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఆహ్లాదభరితంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్కూల్ కమిటీ అధ్యక్షురాలు అప్పురంగి ఈశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థినుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"1947 ఆగస్టు 15న మన దేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందింది. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగఫలితమే మన స్వాతంత్రం," అని పేర్కొన్నారు."ప్రతి ఒక్కరికి స్వతంత్ర భారతదేశాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉంది. దేశాభివృద్ధిలో భాగస్వాములమవ్వాలి," అని విద్యార్థినులను ఉద్దేశించి ఆమె అన్నారు.ఈ వేడుకల్లో విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, నాటికలతో అందరినీ అలరించారు. పాఠశాల ఆవరణ దేశభక్తి శ్లోగన్లు, త్రివర్ణ పతాకాలతో అలంకరించబడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు జి విజయ కుమారి,టి.జ్యోతి,ఎస్. పెద్దమ్మి,టీ.దేవి,బి.లక్ష్మి,ఎం.ఉషా,టీ. శివ ప్రియ,వి.ఝాన్సీ రాణి,టి. పద్మావతి,ఈ.లక్ష్మి,జి.ఎం.ఎం.రమ్య,ఎస్.శ్రీదేవి, ఆఫీస్ స్టాఫ్ బి అనిత,కె.అరుణ,జి.పావని, స్థానిక పేస ఉపాధ్యక్షుడు లకే రామచంద్ర,విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఈ విధంగా ఘనంగా జరిపినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అందరూ ప్రశంసించారు.



# అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- సమరయోధులను స్మరించుకుంటూ నేటితరం ముందుకు నడవాలి
- 35 వ వార్డు పంద్రాగస్టు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :** ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతం త్ర స్వేచ్ఛ వాయువులని మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శు క్రవారం విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ సూచన మేరకు వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి ఆధ్వర్యంలో వార్డు దుర్గాలమ్మ గుడి యందు జాతీయ పతాక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి వాసుపల్లి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలతో కలిసి జనగణమన జాతీయగీతం పాడటం జరిగింది. అనంతరం వన్ టౌన్ ట్రాఫిక్ పోలీసులకు హాట్ వాటర్ కి సంబంధించిన వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అలాగే స్వీట్లు%ు% చాక్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు గడిచాయని, దేశ సరిహద్దుల్లో మన సైనికులు కంటికి నిద్ర తిండి లేని ప్రదేశాలలో ప్రాణాలు పణంగా పెట్టి దేశాన్ని రక్షిస్తున్నార న్నారు. కానీ దేశంలో ఉన్న ద్రోహులు వలన సమాజం నాశనం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి యువతరం మహనీయుల ఆశయాలు అడుగుజాడల్లో నడిచి భారతదేశ గౌరవాన్ని కాపాడి బాధ్యతగా నడుచుకోవాలనీ వాసుపల్లి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ సెక్రెటరీ అబ్బిరెడ్డి ఆదివిష్ణురెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనార్టీసెల్ ప్రెసిడెంట్ సువార్త రాజు, సౌత్ పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ జీరు సూర్యనారాయణ రెడ్డి. సౌత్ గ్రీవెన్స్ సెల్ ప్రెసిడెంట్ మల్లాబుజ్జి. విశాఖ సిటీ విభాగ సెక్రెటరీ కే గంగాధర్. వార్డు నాయకులు నాగిరెడ్డి, పుష్ప, పి రమణమ్మ, యాళ్ల రమణమ్మ, కనకమ్మ, రవి. బప్పి.శేఖర్. భాగ్యలక్ష్మి. వినోద్, ప్రేమ్ కుమార్, దుర్గాప్రసా ద్, నగేష్, చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే.



కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే%ు% ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 15.పెన్ పవర్.** మండలం లో పలు కార్యాలయాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా,కార్యాలయం ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని పూలమాలలతో ఆవిష్కరించి నివాళు లర్పించారు.క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి.అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎందరో సమరయోధులు.మహాత్మా గాంధీ,జవహర్లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,నేతాజీ సుభాష్ చంద్రబోస్,మరియు భగత్ సింగ్,వంటి వారి త్యాగఫలమే ఈ 79 వ స్వతంత్ర దినోత్సవం,వేడుకలు మన దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచిన జాతీయ జెండాను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆమె మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో.ఎమ్మార్వో.ఎన్ శేఖర్.ఆర్.ఐ బి శివ.ఏ.ఎం.సి చైర్ పర్సన్,కడ్రక కళావతి.మండల పార్టీ అధ్యక్షులు,అడ్డాకుల నరేష్,స్థానిక సర్పంచ్,బొత్తాడ గౌరీ శంకర్,విశ్రాంతి వైద్యులు జి ప్రభాకర్ రావు,కూటమి నాయకుల మరియు ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# కోరాబు అరుణ కుమారికి ఉత్తమ సేవల అవార్డు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 15:** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులను సత్కరించారు. ఈ సందర్భంగా జీకే వీధి మండలంలో విధులు నిర్వహిస్తున్న కాఫీ ఉద్యాన అధికారి కోరాబు అరుణ కుమారి ఉత్తమ సేవలందించినందుకు "ఉత్తమ అధికారుల అవార్డు" ను అందుకున్నారు.ఈ అవార్డును జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆమెకు ప్రత్యేకంగా అందజేశారు. ఆమె కాఫీ ఉద్యాన అభివృద్ధిలో తన ప్రత్యేక కృషితో పలు మార్గదర్శక కార్యక్రమాలను అమలు చేసి, రైతులకు మద్దతుగా నిలిచినందుకుగాను ఈ గౌరవం దక్కింది.అరుణ కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు లభించిన గౌరవం బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బందికి సన్మానం...



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 15:స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రింతాడ గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం సచివాలయం వ్యవస్థ ఏర్పాటు నుంచి ఐదేళ్లపాటు సేవలందించి బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బంది కి సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉపసర్పంచ్ సోమేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మెమోంట్,అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకం,శాలువతో సన్మానించారు.

గత ఐదేళ్లు పాటు పంచాయితీ ప్రజలకు అందించిన సచివాలయం సిబ్బంది సేవలను సర్పంచ్ తదితరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పెసా గ్రామ కమిటీ సభ్యులు,చింతపల్లి మార్కెట్ యార్డ్ సభ్యులు శరభన్న దొర,టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కొండబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు బాలరాజు, ఓటమి నాయకులు పాండ్రాజు,వైసిపి నేత లక్ష్మణ్, వెంకట్రావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హెూంమంత్రి చేతుల మీదుగా సేవ పురస్కార అవార్డు అందుకున్న వార్డెన్ పి సుజాత.



పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 15: విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం రోజున అందించే ఉత్తమ సేవా పురస్కారానికి పరవాడ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిని పి. సుజాత ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె హెూంమంత్రి అనిత చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వసతి గృహ అభివృద్ధికి, విద్యార్థుల మెరుగైన ఫలితాలు సాధించడంలో, వసతి గృహంలోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించే విషయంలో వార్డెన్ కనబరచిన కృషికి ఉత్తమ సేవ అవార్డు లభించింది. వార్డెన్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించడం పట్ల వసతి గృహ సంక్షేమ విద్యార్థులు, వార్డెన్ కుటుంబ సభ్యులు, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ వసతి గృహ అభివృద్ధికి ఉన్నతాధికారులు, వసతి గృహ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సేవా సంస్థలు,

సహకరించడం వలనే తనకు ఉత్తమ సేవ పురస్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. వసతి గృహ అభివృద్ధికి సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# సృష్టి వరల్డ్ స్కూల్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









గాజువాక:పెన్ పవర్, ఆగస్టు 15:ఉక్కునగరంలోగల సృష్టి వరల్డ్ స్కూల్లో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అసాధారణమైన దేశభక్తి మరియు వికసిత్ భారత్ అనే స్ఫూర్తిదాయకమైన జాతీయ ఇతివృత్తంతో జరుపుకుంది. ఈ కార్యక్రమంలో 800 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రత్యేక ఆహ్వానితులు హాజరైన ప్రేక్షకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించే మైక్రో ప్లాస్టిక్ స్కిట్, సాయుధ దళాల శౌర్యాన్ని గౌరవించే ధైర్య సైనికుల నివాళి స్కిట్, దేశభక్తిని తలపించే తిరంగా పాట, మాస్ డ్రిల్, ఆకర్షణీయమైన కథక్ నృత్యం మరియు అభివృద్ధి చెందిన భవిష్యత్తు కోసం భారతదేశము యొక్క దార్శనికతను చిత్రీకరించే నేపథ్యం గల వికసిత్ భారత్ నృత్యము, కీబోర్డు వయోలిన్ మరియు గిటార్లతో మిళితం చేసిన స్కూల్ ఆర్కెస్ట్రా ప్రేక్షకులను ఆకర్షించగా మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన ప్రేక్షకుల దృష్టిని మరియు విద్యార్థుల క్రమశిక్షణనకు నిదర్శనంగా నిలిచాయి . టెక్నాలజీ మరియు స్వావలంబనలో భారతదేశం యొక్క పురోగతిని సూచించే వినూత్న రక్షణ నమూనాలైన కామకేజీ డ్రోన్, ఆకాష్ క్షిపణి మరియు బ్రహ్మోస్ ఒక కళ మరియు చేతి పనులు ప్రదర్శన ఫ్రాక్షన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించి ప్రశంసలు పొందాయి.

పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘన కంభం మాట్లాడుతూ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పిల్లలను పెంచడంలో మరియు సృష్టి వరల్డ్ స్కూల్ గొప్ప జాతీయ మరియు ప్రపంచ శ్రేష్టత వైపు నడిపించడంలో నిజమైన భాగస్వాములుగా తల్లిదండ్రులతో చేయి చేయి కలిపి పనిచేయడానికి పాఠశాల నిబద్ధతగా ఉందని పునరుద్ఘాటించారు. పాఠశాల యొక్క బహుళ జాతీయ మరియు ప్రపంచ గుర్తింపు నుండి ప్రారంభ పొందుతూ ప్రతి విద్యార్థిని ఉద్ధరించడంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం కలిసి ముందుకు సాగాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జితేంద్ర నాథ్ సారంగి, విశిష్ట అతిథి డాక్టర్ విజయ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ పి సుశీల రాణి త్రివర్ణ పతాకాన్ని ఎగురువేశారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్. జితేంద్ర నాథ్ సారంగి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం యొక్క నిజమైన స్ఫూర్తిని అందరికీ గుర్తు చేస్తూ లెక్కలేనన్ని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడం మరియు దేశం పోరాటం ప్రయాణానికి ప్రతిబింబముగా నిలిచే త్రివర్ణ పతాకం యొక్క ప్రతీకాత్మక పెరుగుదలను అర్థం చేసుకోవాలని అన్నారు. అతిథి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిజంగా అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మించడంలో అంతర్భాగాలుగా తమ ఆవిష్కరణలు సుస్థిరం చేసుకొని సామాజిక బాధ్యతను స్వీకరించాలని ప్రోత్సహించారు. పాఠశాల డైరెక్టర్ పి. సుశీల రాణి మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తులు గొప్ప నాయకులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాలకు ప్రతిఫలమే మన స్వాతంత్ర్య దినోత్సవం అని, ఎన్ సి సి ఆర్మీ, మరియు నేవీ వింగ్స్ లో బాలబాలికలు చేసిన మార్చ్ ఫాస్ట్ దేశ ఐక్యతకు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇ. చంద్రిక, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపల్ కిరణ్, చీఫ్ అకాడమిక్ హెడ్ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సమాచార శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉపసంచాలకులు కె.సదారావు**



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 15 :సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాల కుల వారి కార్యాలయంలో శుక్రవారం ఉద యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచా లకుల వారి కార్యాలయంలో ఉపసంచాలకులు కె. సదారావు జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది మరియు సెట్విస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



గాజువాక పెన్ పవర్, ఆగస్టు 15:మహావిశాఖ నగరపాలక సంస్థ 72వ వార్డు వైస్సార్సిపి కార్యాలయం లో వార్డు ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ అద్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదనరెడ్డి, రమణ రెడ్డి, రామిరెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, గోవింద్, మధు, రాజు, జగన్, మురళి రావు, దీప్తి, శాంతి, జనకమ్మ, ఆది లక్ష్మి, సత్యనారాయణ, శ్రీరాములు, దుర్గ రావు, కుమారి, భాగ్యం, అన్నపూర్ణ, ఈశ్వర్రావు, దొరబాబు, కార్తీక్, గణేష్, వెంకటేశ్వర రాజు, జగన్నాధం, భానుచందర్, సరస్వతి రావు, జయరాం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 15:పారిశ్రామిక ప్రాంతం న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఎస్సై శ్యాంసుందర్ క్రైమ్ ఎస్ఐ అప్పలరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. జండా వందన కార్యక్రమం ఆగస్టు నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న అప్పలరాజు తో చేయించడం విశేషం.




# ఘనంగా 87వ వార్డులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 15:మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధిలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల నగర్, డాలీ ప్లే స్కూల్, వడ్లపూడి మరియు అప్పికొండ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముందుగా సభ్యులందరకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన దేశానికి స్వాతంత్రం సాధనలో పోరాడిన వీరులందరని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిల్లలకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమం లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, జనసేన వార్డు అధ్యక్షుడు సిరసపల్లి కనకరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, కణితి ఈశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశాఖ ఫార్మాసిటీ కమర్షియల్ హబ్లో వైభవంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు.






**పరవాడ (పెన్ పవర్) ఆగస్టు 15:** విశాఖ ఫార్మాసిటీ కమర్షియల్ హబ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. విశాఖ ఫార్మాసిటీ భద్రతా సిబ్బంది , అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన కవాతు పలువురుని ఆకట్టుకుంది. రిసెప్ట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డాక్టర్ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంతోమంది నాయకులు వారి ప్రాణాలను లెక్కచేయకుండా శాంతియుతంగా పోరాడి మనకి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన వారందరికీ నివాళులర్పిస్తూ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డీజీఎం - హెచ్ఆర్ అండ్ అడ్మిన్ గిరిధర్ రావు బక్షి మాట్లాడుతూ కులమతాలకు, జాతులకు, పేద ధనిక వర్గాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ అని తెలియజేశారు. మన ఈ భారత జాతి వైభవాన్ని ప్రపంచంలో వ్యాపించడానికి మరియు భారతదేశ సంస్కృతిని కొనసాగించడానికి మన భావితరాల వారికి ఇలాంటి పండగల గురించి వాటి ప్రాముఖ్యతను వివరించాలని ఈ సందర్భంగా కోరారు. మన భారత దేశ యువత అన్ని దేశాలలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మన దేశానికి ఖ్యాతిని గడిస్తున్నారని కొనియాడారు. మనకు లభించిన ఈ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని, అందరూ బాధ్యతగా వారి వారి విధులను నిర్వహించి సమైక్యంగా దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. అందరూ అంకితభావంతో వారి వారి విధులను సక్రమంగా నిర్వహిస్తూ మన సంస్థ ద్వారా మన దేశం యొక్క అభివృద్ధికి పాటుపడాల్సిందిగా కోరడమైనది. ఈ మధ్యన జరిగిన అమాయక యాత్రికులపై పహేల్గామ్ అటాక్ తర్వాత ఆపరేషన్ సింధూర్ ను ఇద్దరు మహిళా కమాండర్లు లీడ్ చేసి మన మహిళా శక్తిని మరియు మన భారత జాతి గురించి ప్రపంచానికి మనమంటే ఏమిటో తెలియజేశారన్నారు. మనం ఎప్పుడు శాంతిని కోరుకునే దేశంలో ప్రపంచ అలాగని ఎవరైనా మన జోలికి వస్తే ఎలా ఎదుర్కొంటాము అనే విషయం మొన్నటి ఆపరేషన్ సింధూర్ తెలియజేశాము అని అన్నారు. యువత అందరూ మన దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సృష్టి ఉన్నంత వరకు ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని ఆయన అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు,జగదీష్, రాజు, రాహుల్ , దరియావలి, వెంకటేష్ ప్రసాద్, విష్ణుమూర్తి, బాలమురళి, రసూల్ మరియు ఇతర ఉద్యోగులు వారి పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 15:**సాయిరాం నగర్ 67వ వార్డు గాజువాక లో గల స్వామి విద్యానికేతన్ లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ స్వామి పాలూరు అధ్యక్షత వహించగా, పెదగంట్యాడ మండలం ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ హేమలత మరియు పాఠశాల కరస్పాండెంట్ పాలూరు దేవి.. జ్యోతి ప్రజ్వలను చేయగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు జాతీయ జెండా ఆవిష్కరణ చేయగా, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ మూర్తి మరియు బిజెపి పట్టణ నాయకులు బాటా శ్రీనివాసరావు గూటూరు శంకర్రావు తదితరులు స్వాతంత్రం కోసం తమ జీవితాలను తృణప్రాయంగా అర్పించిన మహానుభావులకు పుష్పమాలలు సమర్పణ చేయగా, గాజువాక పట్టణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్స్ సిపిఎం జోన్ కార్యదర్శి కామ్రేడ్ ఎం రాంబాబు వివిధ విభాగాలలో ప్రత్యేక ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్ మరియు బహుమతులు ప్రధానం చేశారు.

మనకోసం, మనందరి స్వేచ్ఛ కోసం, దేశం కోసం ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడిన వారిని ఈ ఒక్కరోజు గుర్తు చేసుకోవడం కాదు వారి పోరాట స్ఫూర్తితో ఈ దేశాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలి

అభివృద్ధి అంటే కేవలం సంపన్న దేశంగా ఎదగడమే కాదు దేశ ప్రజలందరికీ కనీస అవసరాలు అయినా సరైన తిండి, గూడు, గుడ్డ, విద్య, వైద్యం సమకూర్చవలసిన బాధ్యత పాలకులపై ఉందని కార్యక్రమానికి విచ్చేసిన వివిధ వ్యక్తులు నొక్కి వక్కాణించారు అంతేకాకుండా.

మనం ఎగరవేసే ఈ జాతీయ జెండా ఎగిరేది గాలిలో కాదు మన దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన ఎంతోమంది అమరవీరులు అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ మొదలగు ప్రాణత్యాగాలు మరియు ఎంతోమంది ఆయా అమరవీరుల శ్వాసని విద్యార్థులకు వారి వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్వామి విద్యానికేతన్ పాఠశాల ఇంచార్జ్ జి పద్మజా పూర్ణ, ఏ లక్ష్మీ, తూర్పాటి సూర్యకుమారి, జి లక్ష్మి, ఎస్ రూపులత తదితర ఉపాధ్యాయులు సాయిరాం నగర్ ప్రాంతవాసులు వివిధ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొనడం జరిగింది చివరగా పాఠశాల కరస్పాండెంట్ పాలూరు దేవి గారు చేతుల మీదుగా విచ్చేసిన ఆహ్వానితులకు తల్లిదండ్రులకు ప్రాంత ప్రజలకు స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థిని విద్యార్థులకు వివిధ రూపాల్లో సత్కరించడం జరిగినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మరియు స్కౌట్స్ విశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ లక్ష్మణస్వామి తెలియజేశారు.

# చాపరాతి పాలెం కాలనీలో రోడ్డు గండం - ప్రజల ప్రాణాలకు ప్రమాదం

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 15:**అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం పెదవలస పంచాయతీ పరిధిలోని చాపరాతి పాలెం కాలనీలో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 516ఈ విస్తరణ పనుల నేపథ్యంలో రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిన ఘటన స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది.ఈ కాలనీలో రహదారి కోల్పోవడం వల్ల వర్షాకాలంలో నడవలేని స్థితి ఏర్పడింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ మార్గం పక్కనే బస్ స్టాప్ లేకపోవడం వల్ల ప్రజలు వర్షంలో బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. పైగా, రహదారి పక్కనున్న నివాసాలు కూడా ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. జాతీయ రహదారి విభాగానికి సంబంధించి అధికారులు "ఈ రోడ్డు నిర్మాణ బాధ్యత మా దే" అని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిరంతరం తమ ప్రాణాలను అడ్డుపెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది.ఈ పరిస్థితిపై పెదవలస పంచాయతీ సర్పంచ్ పి.కృష్ణ వంశీ, మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ స్పందిస్తూ %-% వెంటనే రహదారి పునరుద్ధరణ చేపట్టాలని, చాపరాతి పాలెం కాలనీలో బస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. స్థానికులు, నాయకులు చేసే డిమాండ్లపై అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# అమరవీరుల ప్రాణ త్యాగఫలితమే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...!




- సమరయోధులను స్మరించుకుంటూ నేటితరం ముందుకు నడవాలి
- కొయ్యూరు మండలంలో ఘనంగా నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:** ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్ర స్వేచ్ఛ వాయువు అని కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు అభిప్రాయపడ్డారు. మండలంలోని 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించి కొని మండలంలోని 33 పంచాయితీల్లో 23 సచివాలయాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు నేతృత్వంలో జెండా ఆవిష్కరించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి హేమంత్ చౌదరి సి హెచ్ ఓ ప్రశాంత్ కుమార్, సిబ్బందిఆధ్వర్యంలో జండా ఎగరవేశారు. అలాగే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి సిబ్బంది, కొయ్యూరు, మంప పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటరమణ ఎస్సైలు శంకర్రావు కిషోర్వర్మల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధా, సిబ్బందిఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ దేవమని, సూపర్వైజర్లు,సిబ్బంది ఆధ్వర్యంలో అలాగే 23 సచివాలయాల్లో సంబంధిత సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అధికారుల ఆధ్వర్యంలో, పలు గిరిజన సంక్షేమ పాఠశాలల్లోనూ, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ముఖ్యంగా మూడు పెన్నాడు లేని విధంగా మారుమూల పంచాయితీ మఠం భీమవరం, యు ఛీడిపాలెం లో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులతో చుట్టుపక్కల గ్రామస్తులతో ఘనంగా నిర్వహించారు.



# ఎంతోమంది త్యాగధనులు పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర్యం

- జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి
- జాతీయ పతాకాన్ని ఎగురవేసిన విశాఖ ఎంపీ భరత్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :**స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవర ణలో జాతీయ పతాకాన్ని విశాఖ లోక్ సభ సభ్యులు ఎం. భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ స్వాతం త్రం కోసం ఎంతోమంది త్యాగధనులు పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు అని అన్నారు. నాటి నాయకుల త్యాగాన్ని దేశం ఎప్పుడు మర్చిపోదని అన్నారు ప్రతి ఒక్కరూ నాటి నాయకుల పోరాటాన్ని త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు , విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు లొడగల కృష్ణ, ఆరేటి మహేష్, కార్పొరేటర్ గోలగని వీరరావు , జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి , జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు వలిశెట్టి తాతాజీ జిల్లా నాయకులు కొండమ్మ , వానపల్లి గాయత్రి ఫణి కుమారి, విల్లూరి చక్రవర్తి, బొడ్డేటి మోహన్, వాండ్రాసి అప్పలరాజు, బర్ల బాలకృ ష్ణ, కోయిలాడ వెంకటేష్ ,డాక్టర్ సోమయాజుల సురేష్, తమ్మినేని మోహన్, వానపల్లి సత్య, పొడుగు కుమార్, పసర్లపూడి జయరాజ్ జాన్, సనపల కీర్తి , పివి రమణ, నడిగట్ల శంకర్రావు, కొల్లి రమేష్ జయశ్రీ, కేదరి లక్ష్మి, సారిపల్లి మహేష్, గణగళ్ళ సత్య, మైలిపల్లి శ్రీనివా సరావు, ముత్యాల హరిత, పీవీ వసంతరావు, బడికంట నీలకంఠం,తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా బాల మురళీకృష్ణ



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:** స్థానిక మండల పరిషత్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న బాల మురళీకృష్ణ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు నందుకున్నారు. ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం పాడేరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. దీనితో ఏవో బాల మురళీకృష్ణను పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందిస్తున్నారు.

## రాజేంద్రపాలెం, కంఠారం పీహెచ్సీల్లో రోగులకు కష్టాలు...!




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 15:** రోగులు, ముఖ్యంగా గర్భిణీలు బాలింతలను అత్యవసర తరలింపుకు ఉపకరించే అంబులెన్సులు మండలంలోని రాజేంద్రపాలెం, కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా... లేనట్టే...?, లేకపోయినా ఉన్నట్టే... విధంగా తయారయింది. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం పీహెచ్సీకి ఇటీవలే నూతన అంబులెన్స్ మంజూరైనప్పటికీ, డ్రైవర్ లేకపోవడంతో ఉన్నా లేనట్టే క్రింద మారింది. శుక్రవారం ఒక గర్భిణీ ని మారుమూల కునుకూరు నుండి పి హెచ్ సి కి తరలించడానికి హెచ్ వి ఇతర సిబ్బంది అంబులెన్స్ ఉండి కూడా డ్రైవర్ లేక వారు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇక మండలంలోని కంటారం పీహెచ్సీలో డ్రైవర్ ఉన్నప్పటికీ, అంబులెన్స్ పాడవడంతో ఆ పరిధి రోగులకు, గర్భిణీలు బాలింతలకు అంబులెన్స్ ఉండి కూడా లేనట్టుంది.

# 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన స్వామి విద్యానికేతన్







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 15 :**సాయిరాం నగర్ 67వ వార్డులోని స్వామి విద్యానికేతన్ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడి నాయి.వేదికపై పాఠశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మణ స్వామి పాలూరు అధ్యక్షత వహించగా, పెదగం ట్యాడ మండలం ప్రభుత్వ వైద్యాధికారి డా. హేమలత మరియు కరస్పాండెంట్ పాలూరు దేవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శుభా రంభం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ మూర్తి, బీజేపీ పట్టణ నాయకులు బాటా శ్రీనివాసరావు, గూటూరు శంకర్రావు తదితరులు స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు పుష్పమా లలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జోన్ కార్యదర్శి కామ్రేడ్ ఎం. రాంబాబు విద్యా, క్రీడా తదితర రంగాలలో ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు మెడల్స్ మరియు బహు మతులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, “స్వాతంత్ర దినోత్సవాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, స్వాతంత్య్ర సమరయోధుల ఆత్మీయ త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి స్ఫూర్తిని మన జీవితాల్లో పఠించుకోవాలి” అని పిలుపునిచ్చారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదు, దేశ ప్రజలందరికీ మౌలిక అవసరాలు %–% తిండి, నివాసం, విద్య, వైద్యం %–% అందుబాటులో ఉండేలా పాలకులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను వారు వివరించారు.




అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రాజగురు, సుఖదేవ్ లాంటి మహానుభావుల త్యాగాల నేపథ్యాన్ని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించి, దేశ భక్తిని మెరుగుపరిచే ప్రయత్నం చేయబడింది. పాఠశాల ఇంచార్జ్ జి. పద్మజా పూర్ణ, ఉపాధ్యాయులు ఏ. లక్ష్మీ, తూర్పాటి సూర్యకుమారి, జి. లక్ష్మి, ఎస్. రూపలత తదితరులు, సాయిరాం నగర్ ప్రాంత వాసులు, వివిధ ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమం చివరగా, స్కౌట్స్ మరియు గైడ్స్ తరపున విద్యార్థులను, అతిథులను, తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ పాలూరు దేవి గారు సత్కరించారు. ఈ విషయాన్ని స్కౌట్స్ విశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ డా. లక్ష్మణస్వామి తెలిపారు.



# జీకే వీధిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు15:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జీకే వీధి పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వరప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ వరప్రసాద్ ఎస్ఐ అప్పలసూరి ప్రసంగించారు. ఎంతోమంది త్యాగమూర్తుల త్యాగఫలం మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం అని, స్వతంత్రాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హెచ్ అన్నాజీ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు ధుమంతి సత్యనారాయణ, సీతారం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోయిన కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోత దేవుడు, డిప్యూటీ ఎంపీడీవో మహేష్, ఏవో ఇమ్మానియేల్, ఎంపీటీసీ రాజులమ్మ,కూటమి నాయకులు పోత్తూరు కొండలరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ చిట్టి పడాల్, వెలుగు ఏపిఎం సూర్యారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు. జీకే వీధి సచివాలయంలో సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రాజేశ్వరి, జనసేన పార్టీ నాయకులు రీమేల పాల్గొన్నారు. పెద వలసలు సర్పంచ్ కృష్ణవంశీ, దామనపల్లిలో సర్పంచ్ కుందేరి రామకృష్ణ,వంచులలో సర్పంచ్ వనపల కాసులమ్మ, రింతాడలో బొబ్బిలి లక్ష్మి, జాతీయ జెండాను ఆవిష్కరించారు.రింతాడ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుమిత్ర ఆధ్వర్యంలో స్కూల్ చైర్మన్ ఆనంద్ పాల్, వైస్ చైర్మన్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు సన్యాసిరావు, ఇతర టీచింగ్ స్టాప్ కూటమి నాయకులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే చేతులమీదగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణానికి శ్రీకారం





**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 15:**చోడవరం కాంప్లెక్స్ వద్ద ఉచిత బస్సు ( స్త్రీ శక్తీ ) పథకం ను శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు పచ్చ జెండా ఊపి ప్రారంభించటం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం స్త్రీ శక్తి పథకాన్ని ప్రభుత్వం లంచనంగా ప్రారంభించట జరిగింది అని స్త్రీలకు ఈ పథకం ద్వారా ఎంతో మేలు జరుగుతుంది అని వీరు పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డనరి,మెట్రోఎక్స్ప్రెస్,ఎక్స్ ప్రెస్ సర్వీస్ బస్ లలో ఉచితంగా టికెట్ తీసుకొని ప్రయాణించ వచ్చుఅని చెప్పారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లు నాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్,గునూరు పెదబాబు, మండల పార్టీ అధ్యక్షులు కనిశెట్టి మత్స్య రాజు, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న , కొట్టాపు. రూపాదేవిచిన్న మరియు గ్రామ సర్పంచులు ,వార్డు మెంబర్లు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గున్నారు.

# జర్రెల జిటిడబ్ల్యూఏ స్కూల్లో ఘనంగా ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని జర్రెల జిటిడబ్ల్యూఏ హెచ్ పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలతో పాటు ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్వాతంత్ర దినోత్సవం అనంతరం నిర్వహించిన కృష్ణాష్టమి కార్యక్రమంలో విద్యార్థులు ఉట్టి కొట్టే పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన విజేత విద్యార్థికి బహుమతిని అందజేశారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ లోవ కుమారి, పాఠశాల కమిటీ చైర్మన్ రాజారావు హాజరయ్యారు. స్కూల్ హెచ్ఎం సింహాచలం, సిబ్బంది పద్మనాభం, కృష్ణారావు, కోటి భద్రం పడాల్, విజయ్ కుమార్, శేఖర్, ఇతర కూటమి నాయకులు ఈ కార్యక్రమానికి తమ సమైప్యం అందించారు.పిల్లల ప్రతిభను గుర్తిస్తూ నిర్వహించిన ఈ వేడుకలు గ్రామస్థుల మన్ననలు పొందాయి.

# ప్రపంచంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ



- మొదటి స్థానం చేరుకుంటుంది
- పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలో
- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :**పనోరమహిల్స్,వై ఎం సి ఏ,సీతంపేట పార్టీ కార్యాలయం, పోలీస్ బ్యారెక్స్,జైల్ రోడ్ ఉమెన్స్ మహిళాజూనియర్ కళాశాల,39 వార్డ్ లక్ష్మి టాకీస్,వైజాగ్ పటం క్లబ్,36 వార్డ్ ఏవి ఎన్ కాలేజీ,వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుక ల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతీయ గీతం పాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతం త్ర్య సమరయోధుల త్యాగాలు పోరాటాలు ఫలి తంగా స్వాతంత్రం సాధించా మని తెలిపారు ప్రపంచంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ త్వరలో మొదటి స్థానం చేరుకుంటుందని భారతదేశం ప్రధానమంత్రి మోదీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మరింత అభివృ ద్ధి సాధి స్తుందని తెలిపారు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు నిరంతరంగా అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల పెద్దలు పార్టీ నేతలు ప్రతినిధులు పాల్గొన్నారు.



# స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవం లో రాష్ట్ర మంత్రి సత్య ప్రసాద్




ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 15 :**స్వాతంత్ర దినోత్సవ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు సత్య ప్రసాద్ మద్దిలపాలెం డిపోలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ. భరత్,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీలు తమ స్వశక్తితో వ్యాపారం మరియు ఇతర రంగాలలో అభివృద్ధి చెందడా నికి అనేక అవకాశాలు కల్పించే మార్గంగా ఉపయోగపడుతుందని తెలిపారు .

# ప్రతిష్టాత్మకంగా ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం.

**స్త్రీ శక్తి పథకం ప్రారంభించిన ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సియ్యారీ దొన్నుదొర**

**అన్ని రూట్లలో ఉచిత బస్సుల ప్రారంభం.**



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 15** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఆంధ్ర రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ ఈరోజు అనగా ఆగస్టు 15 మనకు స్వాతంత్య్రం వచ్చిన రోజు మహిళలకు కొంత ఆర్థికంగా ఆదుకున్న రోజు అని ఈరోజు నుండి ఈ పథకం మన గిరిజన ప్రాంత మహిళలకు ఈ పథకం చాలా ఉపయోగపడుతుందని అయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నారని అందులో భాగంగా స్త్రీ శక్తి పథకం మా గిరిజన ప్రాంత మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మా మహిళల తరపున నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అన్ని ప్రాంతాలలో ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

మొదటగా ఎన్నో సంవత్సరాల కల బూసి పుట్టు ప్రాంతంలో రవాణాకు ఎంతగానో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులకు ఈరోజు ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర ఆధ్వర్యంలో ఆ ప్రాంత ప్రజల కల నెరవేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అల్లూరి.జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ,జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ జి సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, అరకు జనసేన పార్టీ ఇంచార్జి చిరంజీవి కళాకారుల చైర్మన్ వంపురు గంగులయ్య, బిజెపి నాయకులు,ఆర్టీసీ సిబ్బంది ,అన్ని మండలాల పార్టీ ప్రెసిడెంట్లు సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.







# విశాఖ నగరంలో 79 వ స్వాతంత్రదినోత్సవ వేడుకల దృశ్యమాలిక

పెన్ పవర్, ఆగస్టు 15:నగరంలో గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలోముఖ్య అతిథులుగా పాల్గొన్న రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్.
























## చింతపల్లి మండల కేంద్రంలో పలు కార్యాలయాల్లో ఎగరని త్రివర్ణ పతాకం









**స్వాతంత్ర దినోత్సవం రోజున నిర్లక్ష్యం.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15:-** చింతపల్లి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఉత్సాహంతో ఘనంగా జరుగుతున్న వేళ, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగరని త్రివర్ణ పతాకం, పట్టు పరిశ్రమ, రోడ్లు-భవనాల శాఖ (ఆర్ %డ% బి) , మండల ఇంజనీరింగ్ కార్యాలయం, వ్యవసాయ శాఖ, చింతపల్లి సచివాలయం2, గ్రామీణ నీటి సరఫరా, మండల విద్యాశాఖ,ఎన్ ఆర్ ఈ జి ఎస్, మండల వెలుగు కార్యాలయం, పోస్ట్ ఆఫీస్ జాతీయ జెండా ఎగరవేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 15న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీ. కానీ ఈ కీలక శాఖల కార్యాలయాలు మాత్రం నిశ్శబ్దంగా, నిర్లక్ష్య వాతావరణంలో మూతబడ్డ తలుపులతో కనిపించాయి. అధికారులు ఉన్నారా? లేకపోతే బాధ్యత వహించేది ఎవరు? ఉంటే దేశ గౌరవానికి చిహ్నమైన జాతీయ పతాకాన్ని ఎగరవేయడంలో ఈ నిర్లక్ష్యం ఎందుకు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, ఈ తరహా నిర్లక్ష్యం కేవలం జాతీయ పండుగ పట్ల గౌరవాభావాన్ని మాత్రమే కాకుండా, శాఖల పనితీరుపై ఉన్న అనుమానాలను కూడా పెంచుతోంది.పట్టు పరిశ్రమలకు సంబంధించిన భూములు గత కొంతకాలంగా అక్రమాలకు గురవుతున్నాయన్న ఆరోపణల మధ్య, ఉన్నతాధికారుల గైర్హాజరైన నిర్లక్ష్యం ప్రజల్లో మరింత చర్చనీయాంశంగా మారింది. ప్రజలు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయకపోవడం పై సంబంధిత శాఖలపై క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన మార్గదర్శకాలు అమలు చేయాలని కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర





**జాప్ విశాఖ శాఖ అధ్యక్షులు కీర్తన్**

**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 15.** :రాజ్యాంగంలో ఫోర్త్ ఎస్టేట్ అనేది దేశ కష్ట సుఖాల్లో పూర్తి భూమిక పోషిస్తుందని, దేశ ప్రజల సౌఖ్యం కోసం ఎంతకైనా నిలుస్తుంద ని,జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) విశాఖ అధ్యక్షుడు కే ఎం కీర్తన్ పిలు పునిచ్చారు. పంద్రాగస్ట్ సందర్భంగా వన్ టౌన్ లోని కోటవీధి పొట్టి శ్రీరాములు కళ్యాణ మండపం ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఇతర సామగ్రిని, మిఠాయిల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాప్ విశాఖ శాఖ అధ్యక్షులు కే ఎం కీర్తన్ దేశ సార్వభౌమత్వానికి భంగం కలగకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయులు చూపిన బాటలోనే నడవాలని కోరారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నా రు. నేడు మన దేశం ఎంతో అభివృద్ధి సాధిస్తుం దని చెప్పారు. అయితే మనకు ఇరుగుపొరు గున ఉన్న దేశాలు మనపై అక్కస్సు వెళ్లగొక్కు తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరుగు పొరుగు దేశాల నుండి మన దేశానికి ముప్పు వస్తే అందరూ ఐక్యంగా ప్రతికటించేందుకు సిద్ధంగా ఉండాలని కీర్తన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాప్ విశాఖ శాఖ నాయకులు గంటా చంద్రశేఖర్, జి. దానేష్, పృథ్వీరాజ్, సతీష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# 87వ వార్డ్ లో స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం





**గాజువాక పెన్ పవర్,ఆగస్టు15:** జివియంసి 87వ వార్డు పరిధిలో సూపర్ సెక్స్ పథకాల్లో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి 87 వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని గాంధీ బొమ్మ జంక్షన్ నుంచి వడ్లపూడి, కుర్మన్నపాలెం, దువ్వాడ నుండి గాంధీ బొమ్మ జంక్షన్ వరకు మహిళలతో ప్రయాణం చేసి జీరో టిక్కెట్ మహిళలకు అందజేశారు .వార్డు అభివృద్ధిలో భాగంగా కోటను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఒక్క ఏడాదిలో సుమారు 14 కోట్ల అభివృద్ధి పనులు చేయించామని. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మొన్న దీపం పథకం, నిన్న తల్లికి వందనం, నేడు స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించడం శుభసంచమని. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన పార్టీగా కూటమి ప్రభుత్వం చరిత్రలో తెలుస్తుందని, అటు అభివృద్ధి ఇటు సంక్షేమ పథకాలను చూసి వైసీపీ ఓర్వలేకపోతుందని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రెటరీ లక్కరాజు సోమరాజు, జనసేన వార్డు అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు, క్లస్టర్ ఇంచార్జ్ సూరిశెట్టి పెంటారావు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్ మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సీనియర్ నాయకులు మల్లా రాము, యాబూజి భాస్కరరావు, తిరుమలానగర్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## స్త్రీ శక్తి పథకంతో మహిళలకు పెద్ద పీట ఎమ్మెల్యే గంటా





**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 15 :** రాష్ట్రంలో మహిళల సంక్షేమాన్ని నిధాన లక్ష్యంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం, వారి ప్రయాణ సౌకర్యానికి ఉచిత బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు "స్త్రీ శక్తి పథకాన్ని" శుక్రవారం మధురవాడ ఆర్టీసీ డిపోలో ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మహిళలతో పాటు బస్సులో కొంతదూరం ప్రయాణించి వారి స్పందనను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, "చిన్న ఉద్యోగాలు చేసుకునే మహిళలు, గృహిణులు ప్రయాణ ఖర్చుతో బాధపడకుండా ఉచిత బస్సు సౌకర్యం ద్వారా తాము సులభంగా గమ్యస్థానాలకు చేరవచ్చు" అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,187 బస్సుల్లో మహిళల కోసం 78 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఆర్డినరీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రత్యేకంగా కేటాయించామని తెలిపారు.



ప్రతిరోజూ సుమారు 26.94 లక్షల మంది మహిళలు ఈ సేవలను వినియోగిస్తున్నారని పేర్కొన్న గంటా శ్రీనివాసరావు, ఇందుకు వచ్చే రూ.1,942 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం భారం కాకుండా బాధ్యతగా తీసుకుంటోందన్నారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్టిలో ఉంచు కుని భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేస్తున్నట్లు వెల్లడించారు.అలాగే, "స్త్రీ శక్తి పథకాన్ని అందుబాటులోకి తెచ్చిన నేపథ్యంలో కూటమి హామీల్లో సూపర్ సిక్స్‌లో దాదాపుగా అన్ని హామీలు నెరవేరాయి" అన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ తొలి ఏడాదిలోనే ఎన్నో హామీలను అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని చెప్పారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రవేశపెట్టిన డ్వాక్రా పథకాన్ని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు కూడా ప్రశంసించారన్న గంటా, ఆటో డ్రైవర్ల ఆదాయం పై ప్రభావం పడకుండా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, మధురవాడ డిపో మేనేజర్ సుధా బిందు, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, పలువురు కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ, జెడ్పీటీసీ సభ్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ తూర్పు నియోజకవర్గం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు















**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు15:** 79 వ స్వాతంత్ర దినోత్సవవేడుకలు సందర్భముగా తూర్పు నియోజకవర్గం లో పలు వార్డులలో వేడుకలు ఘనంగా నిర్వహించారు 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మరియు రామకృష్ణాపురంలో జెండా ఎగరవేశారు. 13వ వార్డు వైసిపి ఆధ్వర్యంలో సత్యాల వెంకట ఆధ్వర్యంలో జెండా ఎగరవేసారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండా ఎగురవేశారు. విశాఖ కేంద్ర కారాగారంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తి అరెస్ట్.



**కురుపాం, పెన్ పవర్, ఆగస్టు-15:** కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధి లో ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం నాడు డ్రై డే సందర్భంగా అక్రమ మద్యం అమ్మకాలు జరిగే ప్రదేశాలపై దాడులు నిర్వహించగా కురుపాం మండలం, కురుపాం గ్రామానికి చెందిన గెంబలి శ్రీధర్ ను కురుపాం, ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. శ్రీనివాస రావు, అదుపులోకి తీసుకొని అతడి వద్దనుండి 12 మద్యం సీసాలు సీజ్ చేసి అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ పి . శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగామద్యం అమ్మకాలు చేసినా , గ్రామాలలో గొలుసు దుకాణాల నిర్వహణ కు వేలం పాటలు నిర్వహిస్తున్నా.. అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ వాటిని నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరడమైనది సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఎస్. ఐ.లు జె. రాజశేఖర్ , సి. హెచ్.చంద్ర కాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పైకి ఎగరాల్సిన జాతీయ పతాకం క్రిందకు ఒరిగిన వైనం.





**జెండా కట్టడంలో వైఫల్యం అధికారులు, సిబ్బంది. నిర్లక్ష్యం**

**మండల పరిషత్ కార్యాలయం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దర్శనమిచ్చిన పతాకాలు.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 15: -** చింతపల్లి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎగారాల్సిన మువ్వన్నెల జాతీయ జెండాలు పైకి ఎగురకుండా, కిందకి దిగిన సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించగా, ఇందుకు బిన్నంగా చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి జాతీయ జెండా ఎగుర వేసేందుకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలో త్రాడును కిందకు లాగే సమయంలో, పైకి ఎగరాల్సిన జాతీయ జెండా క్రిందకు దిగింది. సంబంధిత అధి కారులు జెండాను కట్టడంలో వైఫల్యం చెందడమే ఇందుకు ప్రధాన కారణం. జెండా ఎగురుతుందనుకొనే సమయంలో కార్యక్రమానికి విచ్చేసిన అందరూ సెల్యూట్ చేయసాగారు. ఈ క్రమంలో జాతీయ జెండా సక్రమంగా అమర్చక పోవడంతో, కట్టిన జెండా విడిపోయి తాడు పైకి, జెండా కిందకు దిగడంతో కార్యక్రమానికి విచ్చేసిన వారంతా అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలో జెండా కట్టిన స్తంభాన్ని మరలా దించి సక్రమమైన రీతిలో ఏర్పాటు చేయడంతో మండల పరిషత్ అధ్యక్షురాలు అనూష దేవి పతాకావిష్కరణ చేశారు

# "హర్ ఘర్ తిరంగా" స్టాల్‌కు మంత్రులు, కలెక్టర్ నుంచి ప్రశంసలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 15 :** పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహిం చిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'హర్ ఘర్ తిరంగా' స్టాల్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. సమా చార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లో జాతీయ పతాకం ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల జీవితం, జాతి గౌరవాన్ని ప్రతిబింబించే చిత్రాలు, సమాచారాన్ని ప్రదర్శించారు.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాల ఫోటోలు కూడా ఈ ప్రదర్శనలో భాగమయ్యాయి. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంక య్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం విశేషాలను పోస్టర్ల రూపంలో అందించారు.

ఉప సంచాలకులు కె. సదారావు, సహాయ సంచాలకులు డి. రమేష్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది ప్రదర్శన ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్టాల్‌ను సందర్శిం చారు, పొందుపరిచిన సమాచారం, జాతి నాయకుల చరిత్రలపై వారు ఆసక్తి చూపించి, సమాచార శాఖ అధికారులను అభినందించారు.

# ఏకలవ్య పాఠశాల తరలింపుకు శరవేగంగా కసరత్తు

ముంచంగిపుట్టు ఏకలవ్యను నూతన భవనాలను పరిశీలించిన ఓఎస్డీ మూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నూతన భవన సముదాయాన్ని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఓఎస్డీ మూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో ఏకలవ్య నూతన భవనాలను పరిశీలించామని, పెదబయలు వైటీసీలో కొనసాగుతున్న ముంచంగిపుట్టు ఏకలవ్యలో విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో వసతులు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే శరవేగంగా పాఠశాల తరలింపుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ముంచంగిపుట్టు ఎస్ఎంసి కమిటీ ఆయనతో భేటీ అయ్యి త్వరగా పాఠశాల తరలింపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి పాఠశాల తరలింపుకు కృషీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# గిరి సమస్యల పరిష్కార సభలకు వేదిక రచ్చబండ

సర్పంచ్ కమల



**దుంబ్రిగుడ,పెన్ పవర్,ఆగష్టు 15:** గ్రామ సభలకు రచ్చబండ వేదికగా నిలుస్తుందని తూటంగి పంచాయతీ సర్పంచ్ గడ్డంగి కమల అన్నారు. తూటంగి పంచాయతీ పరిధిలో గల జరాయి, దాతురు గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన రచ్చబండలను శుక్రవారం కొబ్బరి కాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డంగి కమల మాట్లాడుతూ రచ్చబండ అనేది గ్రామంలో ఏ సభలు, సమావేశాలు నిర్వహించాలన్న చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. అంతే కాకుండా గ్రామంలోని ఏ పనులు చేసుకోవాలన్న రచ్చబండలో కూర్చొని చర్చించుకునేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. ఈ రచ్చబండలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంతూరు సుబ్బారావు, సూపర్ సర్పంచ్ గడ్డంగి లక్ష్మణ్, వార్డు సభ్యులు బాలన్న, సీత, బిజెవైఎం నాయకులు వై ఎస్ బోస్, జనసేన నాయకులు మజ్జి వివిఎస్ చక్రధర్, వంజే రమేష్, గోమంగి కృష్ణారావు, జరాయి గ్రామస్థులు మామిడి ఆనందరావు, మాధవరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎం.విజయభారతి అధ్యక్షతన 79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్యం మనకు 1947 ఆగస్టు 15 న వచ్చిందని విద్యార్థులకు గుర్తుచేస్తూ ఈ స్వాతంత్ర్యం రావటానికి ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వాతంత్ర్య ప్రజాస్వామ్య సౌధము మన దేశము. మన మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతుంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే. దేశా ఐక్యత, సౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి. మన స్వాతంత్రపు హక్కును వినియోగించుకుంటూ ఇతరుల స్వాతంత్రంపై భంగం కలగకుండా చూసుకుంటూ దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితులలో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యత అని ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థిని, విద్యార్థులు స్వాతంత్ర్య వేడుకను విజయవంతం చేశారు.




# సెల్లుంపుట్టు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** మండలంలో గల జర్రేలా పంచాయతీ, సెల్లుంపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పాంగి భీమరాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు, సహోపాధ్యాయులు రెయ్యల కామేష్, మోహన్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన ఐదవ తరగతి విద్యార్థులు మంజునాథన్, రమ్యశ్రీలతోపాటుగా స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించి విద్యార్థినిలు కవిత, ఇందు, రమ్యశ్రీ ప్రదర్శించిన స్వాతంత్ర దినోత్సవ బుర్రకథ బహుధా ప్రశంసనీయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాల త్యాగలను స్మరించుకుంటూ, దేశభక్తి భావం కలిగి ఉండాలని విద్యార్థులను సూచించారు. 1947 ఆగస్టు 15 రోజున వందల ఏళ్ళ బానిసత్వం నుంచి భారతదేశం విముక్తి పొందింది అన్నారు. దానికి గుర్తుగా స్వాతంత్ర్య అనంతరం నేటి వరకు ప్రతి ఏటా జెండా పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు. తదనంతరం ఉపాధ్యాయుడు కామేష్ మాట్లాడుతూ.. ఈరోజు మనకందరికీ చాలా ప్రత్యేకమైన రోజు అని, భారతదేశ స్వేచ్ఛ కొరకు పోరాడిన మన ధైర్య స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవటానికి ఈ దినోత్సవం జరుపుకుంటామన్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకం ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భీమరాజు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న యునైటెడ్ కింగ్డమ్ నుండి దేశం స్వాతంత్రం పొందినందుకు దాని స్మారకంగా ప్రతి ఏటా ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటామన్నారు. 1947 తర్వాత శాసన సర్వభౌమాధికారం భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయబడింది అన్నారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల భక్తి కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనలు పట్ల ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా భవిష్యత్తులో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో తమ వంతుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది రుకునా, పార్వతి, దోనమ్మ లతో పాటుగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు పరమేష్, డొంబు, పరశురాం, మహేష్, కుమారి పాల్గొన్నారు.

# శేమునాపల్లి లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 15:** చోడవరం మండలం శేమునాపల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ పంచాయితీ సెక్రటరీ మోహన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేసి, తదనంతరం విలేజ్ లో ఉన్నటువంటి ఎంపీపీ స్కూల్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో స్కూల్ చైర్మన్ భాస్కరరావు జెండా ఎగరవేశారు ముఖ్య అతిథులుగా సర్పంచ్ బోగేష్, ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, టిడిపి సీనియర్ నాయకులు దాడి వెంకట అప్పారావు,కృష్ణ,దాడి రమేష్ జనసేన నాయకులు యల్లపు సురేష్,ప్రశాంత్,యర్రా, సాయి,దాడి కోటి, రాము తదితర నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# లంబసింగి ఘాట్ రోడ్డుపై భారీ చెట్లులు కూలి రవాణా అంతరాయం

రెండు గంటల అనంతరం ట్రాఫిక్ పునరుద్ధరణ.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15:-** చింతపల్లి మండలంలో లంబసింగి ఘాట్ రోడ్డు చింతపల్లి%-%నర్సీపట్నం రహదారిపై శుక్రవారం ఉదయం మూడు భారీ వృక్షం లు కూలి అడ్డుగా పడింది. ఈ ఘటనతో మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు రెండు వైపులా ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాల కారణంగా మట్టి తడిసిపోవడంతో వృక్షం వేరులు సహా నేలమట్టమై రహదారిని మూసివేసినట్లు ప్రయాణికులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే చింతపల్లి పోలీసు సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని గొడ్డళ్లు, రంపాలు ఉపయోగించి కొమ్మలను తొలగించారు. రహదారిపై పెద్ద బండ రాళ్లు పడిపోవడంతో దాదాపు రెండు గంటల శ్రమ అనంతరం చెట్టును పూర్తిగా తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. ఈ ఘటన పర్వత ప్రాంత రహదారుల్లో వర్షాకాలంలో వృక్షాలు కూలే ప్రమాదం ఎంత ఎక్కువగా ఉంటుందో మళ్లీ చాటిచెప్పింది. అధికారులు వర్షాకాలంలో ప్రయాణికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# "దుంబ్రిగుడ"లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు




**దుంబ్రిగుడ,పెన్ పవర్, ఆగష్టు 15:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన దుంబ్రిగుడ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పంద్రాగస్టు వేడుకలను శుక్రవారం త్రివర్ణ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో దుంబ్రిగుడ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ త్రివేణి జాతీయ జెండాను ఎగురవేయగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ బాగా ఈశ్వరి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పాంగి రాంబాబు, కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నజీబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శెట్టి ప్రభుదాస్, గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి శెట్టి సుందర్ రావు, కించుమ0డ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గెన్ను అదేవిధంగా కిల్లోగుడ ఆంగ్ల బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత త్రివర్ణ జండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇక్కడి మండలంలోని గల వివిధ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాలల అధ్యాపక సిబ్బంది గడిచిన వారం రోజుల క్రితం నిర్వహించిన వివిధ క్రీడా పోటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపిక బహుమతులను అందజేశారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆనంద్ ఉత్సవంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సెల్లుంపుట్టు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** మండలంలో గల జర్రేలా పంచాయతీ, సెల్లుంపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పాంగి భీమరాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు, సహోపాధ్యాయులు రెయ్యల కామేష్, మోహన్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన ఐదవ తరగతి విద్యార్థులు మంజునాథన్, రమ్యశ్రీలతోపాటుగా స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించి విద్యార్థినిలు కవిత, ఇందు, రమ్యశ్రీ ప్రదర్శించిన స్వాతంత్ర దినోత్సవ బుర్రకథ బహుధా ప్రశంసనీయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాల త్యాగలను స్మరించుకుంటూ, దేశభక్తి భావం కలిగి ఉండాలని విద్యార్థులను సూచించారు. 1947 ఆగస్టు 15 రోజున వందల ఏళ్ళ బానిసత్వం నుంచి భారతదేశం విముక్తి పొందింది అన్నారు. దానికి గుర్తుగా స్వాతంత్ర్య అనంతరం నేటి వరకు ప్రతి ఏటా జెండా పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు. తదనంతరం ఉపాధ్యాయుడు కామేష్ మాట్లాడుతూ.. ఈరోజు మనకందరికీ చాలా ప్రత్యేకమైన రోజు అని, భారతదేశ స్వేచ్ఛ కొరకు పోరాడిన మన ధైర్య స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవటానికి ఈ దినోత్సవం జరుపుకుంటామన్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకం ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భీమరాజు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న యునైటెడ్ కింగ్డమ్ నుండి దేశం స్వాతంత్రం పొందినందుకు దాని స్మారకంగా ప్రతి ఏటా ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటామన్నారు. 1947 తర్వాత శాసన సర్వభౌమాధికారం భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయబడింది అన్నారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల భక్తి కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనలు పట్ల ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా భవిష్యత్తులో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో తమ వంతుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రుకునా, పార్వతి, దోనమ్మ లతో పాటుగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు పరమేష్, డొంబు, పరశురాం, మహేష్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వారిద్దరూ జట్టులో ఉండాల్సిందే.. అది గిల్‌కే మంచిది: రైనా



**హైదరాబాద్ పెన్ పవర్:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డేల భవితవ్యంపై ఎటూ తేలడం లేదు. వారిని జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది బీసీసీఐ స్పష్టత ఇవ్వడం లేదు. స్టార్లను పక్కన పెట్టేందుకే మొగ్గు చూపిస్తుందనే వాదనలూ ఉన్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడి అప్పుడు రిటైర్‌మెంట్ తీసుకుంటారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వారిద్దరూ వన్డేల్లో కొనసాగినంత కాలం ఆడించాలని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. అప్పుడే భారత జట్టు వన్డే సెటప్‌లో కుదురుకోవడానికి కుర్రాళ్లకు కాస్త సమయం లభిస్తుందని పేర్కొన్నాడు. "రోహిత్, విరాట్ కోహ్లీ అనుభవం జట్టుకు చాలా ముఖ్యం. జూనియర్లతో కలిసి సీనియర్లు తమ అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతడికి విరాట్, రోహిత్ వంటి ప్లేయర్ల మద్దతు అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించారు. వరల్డ్ కప్‌లను సొంతం చేసుకున్న జట్టులో సభ్యులు. విరాట్ ఇటీవలే ఐపీఎల్ టైటిల్‌నూ దక్కించుకున్నాడు. అందుకే, ఇలాంటి క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో కొత్త కుర్రాళ్లతో కలిసి ఉండాలి" అని రైనా వెల్లడించాడు.

**సిరాజ్ ఉండాల్సిందే..**

"మహ్మద్ సిరాజ్ అన్ని ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న క్రికెటర్. అందుకే, మూడు ఫార్మాట్లలోనూ సిరాజ్‌కు చోటు ఇవ్వాలి. టెస్టుల్లోనే కాకుండా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ ఆడించాలి. ఇటీవల జరిగిన టెస్టు సిరీస్‌లో ఏకంగా 187 ఓవర్లు వేశాడు. ఏమాత్రం ఇబ్బందిపడకుండా అన్ని టెస్టులూ ఆడేశాడు" అని రైనా వ్యాఖ్యానించాడు.

# 2008లోనే వన్డేలకు గుడ్ బై చెప్పే వాడిని.. సచిన్ వల్లే ఆగిపోయా: సెహ్వాగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా డేరింగ్ అండ్ డాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ ఆసక్తికర విషయం వెల్లడించారు. 2008లో అప్పటి భారత వన్డే కెప్టెన్ ధోని తనను జట్టు నుంచి తప్పించడంతో అప్పుడే వన్డే ఫార్మాట్?కు వీడ్కోలు పలుకుదామనుకున్నానన్నాడు సెహ్వాగ్. కానీ సచిన్ వద్దని చెప్పడంతో తన నిర్ణయం మార్చుకున్నానన్నాడు ఈ నజాఫ్‌గఢ్ నవాబ్. ఓ ఇంటర్వ్యూలో పదమ్‌జీత్ సెహ్రావత్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ.. "2008లో ఆస్ట్రేలియాలో జరిగిన ట్రై-సిరీస్?లో విఫలం కావడంతో ధోని నన్ను జట్టు నుంచి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం వరకు టీమ్?లో చోటు దక్కలేదు. ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం లేనప్పుడు ఇక వన్డే క్రికెట్ ఆడటంలో అర్థం లేదని నాకు అనిపించింది. ఇక వన్డేలకు గుడ్ బై చెప్పాలనుకున్నా. రిటైర్మెంట్ కావాలనుకుంటున్న విషయాన్ని సచిన్?తో చెప్పా. కానీ సచిన్ వద్దని చెప్పారు. 1999-2000లో తనకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని.. అప్పుడు తాను కూడా క్రికెట్?ను విడిచిపెడదామనుకున్నా కానీ కొన్ని రోజులకు ఆ దశ నుంచి బయటపడ్డానని సచిన్ ఆయన ఎక్స్ పీరియన్స్? గురించి నాకు చెప్పారు. ప్రస్తుతం నువ్వు కూడా అలాంటి సిట్యూయేషన్?లోనే ఉన్నావని.. కానీ తొందర్లోనే ఈ గడ్డు కాలం నుంచి బయటపడతావని సచిన్ ధైర్యం చెప్పారు. ఆవేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. 1-2 సిరీస్‌ల ఆడి ఆ తర్వాత రిటైర్మెంట్ గురించి ఆలోచించమని చెప్పారు. సచిన్ మాటతో రిటైర్మెంట్ ఆలోచనను విరమించుకున్నా. ఆ తర్వాత జరిగిన సిరీస్?లో అద్భుతంగా రాణించా. పరుగుల వరద పారించా. ఆ తర్వాత 2011 ప్రపంచ కప్ కూడా ఆడాను. మేం టోర్నీ విజేతగా నిలిచాం" అని తన కెరీర్ లోని గడ్డు కాలం గురించి వెల్లడించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లలో ఒకరైన సెహ్వాగ్.. 2015 అక్టోబర్‌లో అన్ని రకాల క్రికెట్‌ల నుంచి రిటైర్ అయిన విషయం తెలిసిందే.

# వన్డే వరల్డ్ కప్: విమెన్స్ జట్టు ట్రైనింగ్ పూర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వదేశంలో జరిగే వన్డే వరల్డ్ కప్ కోసం ఇండియా విమెన్స్ జట్టు పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఈ మేరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 10 రోజుల హై ఇంటెన్సిటీ ట్రైనింగ్‌ను పూర్తి చేసింది. మ్యాచ్ సిమ్యులేషన్స్, కండిషనింగ్‌తో పాటు తమ బలాలపై దృష్టి పెట్టింది. ఇప్పటివరకు టీమిండియా ఖాతాలో వరల్డ్ కప్ లేదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మెగా టోర్నీలో ఎలాగైనా కప్ కొట్టాలనే బలమైన లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. సొంతగడ్డపై ఆడుతుండటం కూడా ఇండియాకు కలిసొచ్చే అంశం.

'ఫిట్‌నెస్ స్థాయిలను పెంచుకోవడం, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, రాబోయే సవాళ్లకు జట్టును సిద్ధం చేయడమే ఈ శిబిరం లక్ష్యం' అని బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. సెప్టెంబర్ 14 నుంచి ఆసీస్‌తో మూడు వన్డేలు ఆడనున్న ఇండియా.. 30న శ్రీలంకతో వరల్డ్ కప్ తొలి మ్యాచ్ ఆడనుంది. 'ఇండియన్స్ ఎదురుచూస్తున్న ఆ అడ్డంకిని మేం ఛేదించాలనుకుంటున్నాం. వరల్డ్ కప్ ఎప్పుడూ మాకు ప్రత్యేకమైందే. దేశం తరఫున ఏదో ఒకటి ప్రత్యేకంగా చేయాలనుకుంటున్నాం. నేను యువీ భయ్యాను చూసినప్పుడల్లా నాకు ప్రేరణనిస్తుంది' అని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది.



నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది

# సైలెంట్‌గా ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన స్టార్ హీరో



భజరంగి భాయిజాన్, టైగర్ ఫ్రాంఛైజీలో తొలి రెండు సినిమాలు సల్మాన్ ఖాన్ కెరీర్ కి గొప్ప విజయాలుగా నిలిచాయి. టైగర్ 3 ఆశించినంత విజయం సాధించలేదు. భారీ సినిమాలు ఫ్లాపులవ్వడంతో సల్మాన్ ఖాన్ తీవ్ర నిరాశలో ఉన్నాడు. ఇప్పుడు కంబ్యాక్ కోసం అతడు ఒక దేశభక్తి సినిమాని ప్లాన్ చేసాడు. ఇది ఇండియా-చైనా బార్డర్ నేపథ్యంలోని సినిమా. గల్వాన్ లోయలో భారత సైనికులు, చైనా సైనికుల మధ్య సాగిన భయానకమైన బాహాబాహీ ముష్టి యుద్ధం నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే స్క్రిప్టును సిద్ధం చేసారు.

అయితే ఈ సినిమా చిత్రీకరణ రకరకాల కారణాలతో ఆలస్యమవుతూనే ఉంది. కానీ ఇప్పుడు ఈ సినిమా పూర్తిగా ఆగిపోయిందని తెలుస్తోంది. ప్రముఖ విమర్శకుడు కేఆర్కే తాజా కథనంలో ఊహించని కొన్ని కారణాలను చెప్పుకొచ్చాడు. ఈ సినిమా బడ్జెట్ల కారణంగా లేదా నటీనటుల సమస్యతో ఆగిపోలేదని, ఈ కథ భారత రక్షణ శాఖ ఆమోదం పొందాల్సి ఉండగా, అది లభించలేదని కేఆర్కే చెప్పారు. మొదట ఈ సినిమా తీయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ అంగీకరించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అమెరికాలో ట్రంప్ సుంకాల నేపథ్యంలో భారతదేశం ఇప్పుడు పొరుగు దేశమైన చైనాతో దౌత్య పరమైన సత్సంబంధాలు కొనసాగించాలనుకుంటోంది. వ్యాపార వాణిజ్యాల పరంగా ఇప్పుడు ఇరు దేశాలు స్నేహ సంబంధాలను పెంచుకోవాలనుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో గల్వాన్ లోయ వివాదంపై సినిమా తీస్తే అది సంబంధాలను దెబ్బ తీస్తుంది. అందువల్ల రక్షణ శాఖ దీనికి అనుమతులు ఇవ్వలేదని కేఆర్కే తన కథనంలో పేర్కొన్నారు.సల్మాన్ ఖాన్‌కి ఇది మంచి దేశభక్తి సినిమా అవుతుంది. కానీ ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ సమయంలో ఇలాంటి సినిమాని తెరకెక్కించినా కానీ రిలీజ్ కి ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకే సల్మాన్ సైలెంట్ గా ఈ ప్రాజెక్టును పక్కన పెట్టడం మంచి నిర్ణయం అవుతుందని కేఆర్కే విశ్లేషించాడు.



మిస్ యూనివర్స్ ఇండియాలో రిద్ధి కుమార్ దే 1 లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com